DATE: 23-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 262

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

బుధవారం 23 మార్చి, 2022



రాష్ట్రానికి 10 మంది కొత్త న్యాయమూర్తులు
కేంద్ర ప్రభుత్వ సిఫారసుకు రాష్ట్రపతి ఆమోదం 2లో



తెలంగాణ ఎంసెట్, ఈసెట్ షెడ్యూల్ విడుదల
జూలైలో ఎంసెట్ నిర్వహణకు తేదీల ప్రకటన 2లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# పెట్రో మంట

సామాన్యులపై పెట్రో, గ్యాస్ ధరల దాడి

అనుకున్నట్లుగానే ధరల పెరుగుదల
ఉక్రెయిన్ యుద్ధం కారణంగా మరింత వడ్డింపు



- పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ ఆగ్రహం
- మోడీ అధికారం చేపట్టాక ఎక్సైజ్ సుంకాల మోత
- 8 ఏళ్లలో రూ.26లక్షల కోట్లను వసూళ్లు చేశారని ఆరోపణ
- మోడీ తీరుపై మండిపడుతూ వివరాలు విడుదల

**న్యూఢిల్లీ,మార్చి22:** అంతా అనుకున్నట్లు మరోమారు పెట్రో పిడుగు పడింది. వంటింట్లో సిలిండర్ ధర పేలింది. ఉక్రెయిన్ యుద్ధం పుణ్యమా అని ధరలు దాడి చేశాయి. ఎన్నికల తరవాత పెంపు అనివార్యం అనుకుంటున్న క్రమంలో ఉక్రెయిన్ యుద్ధం కూడా తోడయ్యింది. ఈ క్రమంలో సామాన్యులపై పెట్రో, డీజిల్, గగ్యాస్ ధరల భారం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అటు పెట్రోల్, డీజిల్.. ఇటు గ్యాస్ సిలిండర్.. అనుకున్నదంతా జరిగింది. దాదాపు ఐదు నెలల తర్వాత పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగితే.. తాజాగా గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగాయి. సామాన్యులకు షాకిస్తూ చమురు సంస్థలు గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచేశాయి. ఈ పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమలులోకి వచ్చాయి.

- మిగతా 2లో

## హైదరాబాద్‌కు
# ఫిస్కర్ ఐటీ

డిజిటెక్ సెంటర్ ఏర్పాటుకు కాల్అవే గోల్ఫ్ కంపెనీ ముందుకు

హెన్రీక్ ఫిష్కర్, సీఎఫ్‌వో గీతా ఫిస్కర్‌తో మంత్రి కేటీఆర్ భేటీ

ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమకు తెలంగాణ గమ్యస్థానం అవుతుందన్న మంత్రి

హైదరాబాద్,మార్చి22: లాస్ ఏంజెల్స్‌లోని ఆ కంపెనీ ప్రధాన కార్యాలయంలో ఫిస్కర్ ఐటీ సీఈఓ హెన్రీక్ ఫిష్కర్, సీఎఫ్‌వో గీతా ఫిస్కర్‌తో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన రంగంలో మరొక ప్రముఖ కంపెనీ అయిన ఫిస్కర్.. హైదరాబాద్‌లో ఐటీ, డిజిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నది. కొంతకాలంగా తెలంగాణ సర్కారుతో సంప్రదింపులు జరుపుతున్న కంపెనీ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమకు తెలంగాణనే గమ్యస్థానంగా మారబోతుందని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలను తమ ప్రభుత్వం తీసుకుందని ఫిస్కర్ ప్రతినిధులకు మంత్రి కేటీఆర్ వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈవీ పాలసీపై చర్చించారు. హైదరాబాద్ కేంద్రంగా పలు కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తున్నాయన్నారు. ఇక జడ్ఎఫ్, హుండాయ్‌లాంటి పలు కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా తమ టెక్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న విషయాన్ని ఈ సమావేశంలో కేటీఆర్ ప్రస్తావించారు.


- మిగతా 2లో



## అమెరికా కంపెనీలపై
# సైబర్ దాడుల ప్రమాదం

ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో జో బైడెన్ హెచ్చరిక

భారత్ మాత్రమే తటస్థంగా ఉంటోందని చురకలు



**వాషింగ్టన్,మార్చి22:** ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిన రష్యాపై అమెరికా మిత్ర దేశాల వైఖరి అంతా ఒక్కటిగానే ఉందని, కానీ ఒక్క భారత మాత్రమే భిన్నమైన విధానాన్ని అవలంబిస్తున్నట్లు జో బైడెన్ అన్నారు. వాషింగ్టన్‌లో వ్యాపారవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బైడెన్

- మిగతా 2లో

# ఢిల్లీకి చేరిన తెలంగాణ కాంగ్రెస్ పంచాయితీ

హస్తినకు చేరిన విహెచ్, రేవంత్ తదితరులు

జగ్గారెడ్డి వ్యవహారంతో సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్,మార్చి22: తెలంగాణ కాంగ్రెస్ పంచాయితీ ఢిల్లీకి చేరింది. కాంగ్రెస్‌లో నిచ్చెన లాడం అలవాటున్న కారణంగా ఎవరు కూడా తమపట్టును వీడేలా లేరు. మాణిక్యం ఠాగూర్, కేసీ వేణుగోపాల్‌తో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. తెలంగాణలో తాజా పరిణామాలను రేవంత్‌రెడ్డి మాణిక్యం ఠాగూర్, కేసీ వేణుగోపాల్ వివరించనున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ల పంచాయితీ ఇంకానూ కొనసాగుతోంది. సీనియర్ల మీటింగ్‌పై కాంగ్రెస్ హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. వి.హనుమంతురావుపై వేటు అంటూ కాంగ్రెస్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. మరోవైపు వీహెచ్ కూడా ఢిల్లీలోనే ఉన్నారు. కాగా పార్టీ బాధ్యతల నుంచి జగ్గారెడ్డిని తొలగించడంపై ఆయన రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క కూడా ఢిల్లీకి చేరుకున్నారని వార్తలు వస్తున్నాయి.

- మిగతా 5లో

# నా పంచాయితీ అంతా రేవంత్ రెడ్డితోనే

- నాకు ఝలక్ ఇచ్చుడు కాదు..నేనే ఝలక్ ఇవ్వబోతున్నా
- ముమ్మందు రేవంత్ అసలు స్వరూపం బయటపెడతా
- చంద్రబాబు రేవంత్‌కు సరిగా ట్రైనింగ్ ఇవ్వలేదు
- పిసిసి చీఫ్ పదవి నేను కూడా ఆశించాను
- తాను సోనియా, రాహుల్‌లకు విధేయుడను
- కెసిఆర్‌తో రాజకీయ విభేదాలు లేవు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**హైదరాబాద్,మార్చి22:** తన పంచాయితీ అంతా రేవంత్ రెడ్డితోనే అని కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి మంగళవారం మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉండాలనే అనుకుంటున్నానని

- మిగతా 5లో

## ఓటమి భయంతోనే
# కేసీఆర్ డ్రామాలు



- 105 సీట్లు వచ్చే మ్మకం ఉంటే పీకే ఎందుకు
- ఎరువుల ధరలు పెంపుతో రైతులు అప్పులపాలు
- కౌలురైతులకు కూడా రైతుబంధు ఇవ్వాలి
- కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- కేసీఆర్ దోపిడీకి సహకరిస్తోన్న బీజేపీ
- సింగరేణి దోపిడీపై సిబిఐ విచారణ చేయాలి
- ఢిల్లీలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్

**న్యూఢిల్లీ,మార్చి22:** వచ్చే ఎన్నికల్లో 105 సీట్లు సాధిస్తామని చెబుతున్నా కేసీఆర్... పీకేను ఎందుకు తెచ్చుకున్నారని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

- మిగతా 2లో

## ధర్మపురి నృసింహుని రథోత్సవానికి
# భారీ ఏర్పాట్లు

సంప్రదాయ రీతిలో వేద సదస్యం

ఆకట్టుకున్న గయోపాఖ్యానం పౌరాణిక నాటకం

అలరించిన ప్రేంకుమార్ మిమి క్రీ



రామ కిష్టయ్య సంగన భట్ల...

ధర్మపురి మార్చ్ 22 (ప్రజా మంటలు) : సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ధర్మపురి దేవస్థానంలో నిర్వహిస్తున్న లక్ష్మీనరసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం బుధవారం నిర్వహించనున్నందున అధిక మవుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం, మున్సిపల్, ఇతర సంబంధిత అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణ మహోత్సవ, తెప్పోత్సవ, డోలోత్సవాది కార్యక్రమాలు, ఉత్తర, దక్షిణ దిగ్యాత్రలు విజయవంతంగా పూర్తి చేసుకుని, వేద సదస్యం, భోగమంటపం, సంగీత సభలను ముగించుకున్న శ్రీనృసింహుడు, సకలాభరణ శోభితయై వెలుగొందుచున్న లక్ష్మీదేవితో కూడి, తమ ఏకాంత మందిరాన నిద్రించుచున్న సమయాన,

- మిగతా 5లో

## ప్రజానాడి






# ఢిల్లీ మూడు కార్పోరేషన్ల విలీనం

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- ఆప్‌కు ఎదురుదెబ్బ అంటున్న నేతలు

**న్యూఢిల్లీ,మార్చి22:** పంజాబ్ ఎన్నికల్లో విజయంతో జోరుమీదున్న ఆప్ సర్కారుకు కేంద్రం షాక్ ఇచ్చింది. దేశ రాజధానిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లను విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం అధికార పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ కానున్నది. కార్పొరేషన్ల విలీనానికి మంగళవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఢిల్లీకి ఒక్కరే మేయర్ ఉండనున్నారు. ఉత్తర, దక్షిణ, తూర్పు మున్సిపల్ కార్పొరేషన్లు కాకుండా ఒకే కార్పొరేషన్‌గా ఏర్పాటు కానున్నది. ఈ మేరకు డీఎంసీ

- మిగతా 2లో

# పెట్రో మంట



మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన మోదీ సర్కార్ ఎల్‌పిజి సిలిండర్ ధరను కూడా పెంచడంతో ప్రజలపై అదనపు భారం పడనుంది. వంటగ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచింది. మంగళవారం నుండి ఈ ధరలు అమల్లోకి వచ్చాయి. ఢిల్లీ, ముంబైలలో ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.949.50కు పెరిగింది. కోల్‌కతాలో రూ.976, చెన్నైలో రూ.965.50లు, లక్నోలో రూ.987.50కి పెరిగింది. తెలంగాణలో రూ.1,002, ఏపిలో రూ.1,008గా ఉంది. ఈ క్రమంలోనే దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దాదాపు 5 నెలల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలను చమురు సంస్థలు పెంచాయి. తెలంగాణలో లీటర్ పెట్రోల్‌పై 90 పైసలు, డీజిల్‌పై 87 పైసలు పెరిగింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 109.10 కాగా, డీజిల్ ధర రూ. 95.49గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో లీటర్ పెట్రోల్‌పై 88 పైసలు, డీజిల్‌పై 83 పైసలు పెరగగా, విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ. 110.80, డీజిల్ ధర రూ. 96.83గా ఉంది. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 96.21, డీజిల్ ధర రూ. 87.47గా ఉంది. ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ. 110.82, డీజిల్ ధర రూ. 95.00గా, కోల్‌కతాలో పెట్రోల్ రూ. 105.51, డీజిల్ రూ. 90.62, చెన్నైలో పెట్రోల్ రూ. 102.16, డీజిల్ ధర రూ. 92.19గా ఉంది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతాతో పాటు ఇతర నగరాల్లో 14.2 కేజీల వంట గ్యాస్ సిలిండర్ ధరలను రూ. 50 మేరకు పెంచాయి. అలాగే 5 కేజీల గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ. 349కి చేరుకోగా.. 10 కేజీల సిలిండర్ ధర రూ. 669కి, 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 2003.50కి పెరిగింది. పెరిగిన రేట్లను ఒకసారి పరిశీలిస్తే.. ఢిల్లీ, ముంబైలలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 949.50కి చేరుకోగా.. కోల్‌కతాలో రూ. 976, చెన్నైలో రూ. 965, లక్నోలో రూ. 987, పాట్నాలో రూ. 1039కి గ్యాస్ సిలిండర్ ధర చేరుకుంది. దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడంపై కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. గత ఎనిమిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం పలుమార్లు పన్నులు పెంచి రూ.26లక్షల కోట్లు వసూలు చేసిందని కాంగ్రెస్ ఆరోపించింది. చమురు ధరలను యూపీయే హయాంలోని ధరలకే అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేసింది. సిగ్గులేని దోపిడీని ఆపాలని, ద్రవ్యోల్బణం ప్రజల జీవితాన్ని నాశనం చేసిందని మండిపడింది. ద్రవ్యోల్బణం అంశంపై మంగళవారం కాంగ్రెస్ పార్టీ బీజేపీ,
కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రకటన విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో గెలిపించండి.. హోలీ రోజున ఉచిత గ్యాస్ సిలిండర్లు తీసుకెళ్లాలని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారని.. తాజాగా సిలిండర్లు ఉచితంగా ఇవ్వకుండా.. మరింత భారం మోపారని పేర్కొన్నారు. 2014 మేలో మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకం లీటర్‌కు రూ. 9.20 మాత్రమేనని, డీజిల్‌పై సుంకం లీటర్‌కు రూ. 3.46గా ఉండేది.. ఇప్పుడు పెట్రోల్‌పై రూ.18.70, డీజిల్‌పై రూ.18.34కి బీజేపీ ప్రభుత్వం పెంచిందని ఆరోపించింది. యూపీఏ పాలనలో కంటే ఎక్సైజ్ సుంకాన్ని పెట్రోల్‌పై 203, డీజిల్‌పై 531 శాతం ఎక్కువని పేర్కొంది. 2014-15 నుంచి 2021-22 వరకు ఎనిమిదేళ్ల కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై పలుమార్లు పన్నులు పెంచుతూ వచ్చిందని కాంగ్రెస్ ఆరోపించింది. 8 ఏళ్లలో రూ.26లక్షల కోట్లను ప్రజల నుంచి వసూలు చేసిందని, లాక్‌డౌన్ తర్వాత పెట్రోల్ డీజిల్ ధరలను పదే పదే పెంచుతూ వచ్చారని, ఎక్సైజ్ సుంకాన్ని దండుకున్నారని మండిపడింది. 22 మార్చి 2020న, రెండేళ్ల క్రితం ఇదే రోజున.. పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా రూ. 69.59, రూ. 62.29 ఉన్నాయని. ఇప్పుడు లీటర్‌కు రూ. 96.21, రూ. 87.47కి పెరిగాయని పేర్కొన్నది. 2014 మే 26న ప్రధానమంత్రి నరేంద్రమోదీ బాధ్యతలు స్వీకరించిన సమయంలో దేశంలోని చమురు కంపెనీలు బ్యారెల్ ముడి చమురును 108 డాలర్లకు పొందాయని కాంగ్రెస్ పేర్కొంది. ప్రస్తుతం ముడి చమురు ధర బ్యారెల్‌కు 108.25 డాలర్లు ఉందని.. ఆ సమయంలో పెట్రోల్ రూ.71.41, డీజిల్ రూ. 55.49 అందుబాటులో ఉంటే.. ఇప్పుడు పెట్రోల్ రూ.96.21, డీజిల్ రూ. 87.47 చొప్పున విక్రయిస్తున్నట్లు ఆరోపించింది. ముడి చమురు ధరలు గతంతో పోలిస్తే సమానంగా ఉన్నా.. పెట్రోల్‌పై రూ.24.80, డీజిల్‌పై రూ.31.98 చొప్పున పెంచాయని ధ్వజమెత్తింది. దేశ ప్రజలను మోసం చేసి కష్టపడి సంపాదించిన సొమ్మును దోచుకుంటున్నా రనడానికి ఇదే అతిపెద్ద సాక్ష్యమన్నది. సౌదీకి చెందిన అరామ్కో ఎల్‌పీజీ ధరల ఆధారంగా.. ఎల్‌పీజీ రేట్లు నిర్ణయించబడుతున్నాయి. ప్రస్తుతం రేటు మెట్రిక్ టన్నుకు 769.11 డాలరు. భారత కరెన్సీలో మెట్రిక్ టన్నుకు రూ.58,367.75. అంటే ఎల్‌పీజీ అంతర్జాతీయ ధర కిలోకు రూ.58.37. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ రూ.14.2 కిలోలు ఉంటుంది. దీంతో ఒక్కో సిలిండర్ ధర రూ.828.82 అవుతుందని, ఈ ధరపై మోదీ ప్రభుత్వం 5శాతం జీఎస్టీ విధిస్తుందని, బాటిలింగ్ ఫీజు, ఏజెన్సీ కమిషన్ రవాణా చార్జీలతో కలిపి దేశ ప్రజల నుంచి సిలిండర్‌కు రూ.రూ.949 రూ.1100 వసూలు చేస్తున్నారని కాంగ్రెస్ పేర్కొంది. యూపీఏ హయాంలో ఎల్పీజీ అంతర్జాతీయ ధర 885.2 డాలర్లు కొనుగోలు చేసినా.. సామాన్య ప్రజలకు సబ్సిడీపై రూ.399 నుంచి రూ.414కి అందించి ఊరట కల్పించిందని పేర్కొంది.

## ఢిల్లీ మూడు కార్పోరేషన్ల విలీనం

మొదటిపేజీ తరువాయి..

చట్టంలోని సెక్షన్‌లో మార్పులు జరుగనున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని 17 సెక్షన్ల అధికారాన్ని ఢిల్లీ ప్రభుత్వం నుంచి కేంద్రం తొలగించే అవకాశం లేకపోలేదు. ఇంతకు ముందు సెక్షన్ల కింద చర్యలు హక్కు కేంద్రానికి హక్కు ఉండేది. అయితే, 2009 అక్టోబర్‌లో కేంద్రం ఆయా సెక్షన్ల కింద చర్యలు తీసుకునే హక్కును ఢిల్లీ ప్రభుత్వానికి బదలాయించింది. అప్పటి నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌పై ఢిల్లీ ప్రభుత్వ జోక్యం పెరిగింది. ఢిల్లీ ప్రభుత్వం నుంచి మున్సిపల్ కార్పొరేషన్ల అధికారాన్ని బదలాయించాలని స్థానిక బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లను విలీనం చేసి, డీఎంసీ చట్టంలో మార్పులు చేసినట్లుగా వార్తలున్నాయి. ఆప్ ప్రభుత్వం కార్పొరేషన్లలో సంబంధిత విభాగాలకు చెందిన పనుల ఫైళ్లపై జాప్యం చేస్తోందని, తద్వారా కార్పొరేషన్ల పనితీరుపై ప్రభావం చూపుతుందని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో కార్పొరేషన్లను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలని బీజేపీ నేతలు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## పద్మశ్రీలుపొందిన వారికి కిషన్ రెడ్డి అభినందనలు

### తెలుగు వారిని సన్మానించిన బండి సంజయ్

న్యూఢిల్లీ,మార్చి 22: తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ అవార్డులు అందుకున్న దర్శనం మొగులయ్య, సహస్రావధాని గరికపాటి నరసింహారావు, గోసవీడు షేక్ హసన్ సాహెబ్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కిషన్ రెడ్డి టిట్టర్‌లో ఫొటోలను పోస్ట్ చేసి అభినందించారు. ఆయా రంగాల్లో వారు చేసిన అపారమైన కృషికి ఈ అవార్డులు దక్కాయంటూ



ప్రశంసలు కురిపించారు. కాగా.. భారత తొలి సీడీఎస్ జనరల్ బిపిన్ రావత్‌కు మరణానంతరం కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ ప్రకటించగా.. ఈ పురస్కారాన్ని ఆయన కుమార్తెలు క్రితిక, తరణి అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన దర్శనం మొగులయ్య తన పాటల ద్వారా ప్రజల మనసును గెలిచాడని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పద్మశ్రీ దర్శనం మొగులయ్యను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మొగులయ్యకి వెంకటస్వామి ఫౌండేషన్ నుంచి రూ. లక్ష బహుమతిని వివేక్ ప్రకటించాడు. గతంలో ధనిక వర్గాలు, డబ్బున్నవారికే అవార్డులు దక్కేవన్నారు. కానీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకూ అవార్డులు దక్కుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగిలయ్యను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి సన్మానించారు. అనంతరం వెంకటస్వామి ఫౌండేషన్ నుంచి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... కఠిక పేదరికం నుంచి వచ్చిన మొగిలయ్య తన పాటతో అందరి మనసులను గెలుచుకున్నారన్నారు. ఆయన ప్రతిభకు మెచ్చి కేంద్ర ప్రభుత్వం ఆయనను ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. గతంలో ధనిక వర్గాల వారికే అవార్డులు దక్కేవని, కానీ మోడీ సర్కార్ లో నిరుపేదలకు అవార్డులు వస్తున్నాయని చెప్పారు. వివేక్ వెంకటస్వామితో పాటు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### అమెరికా కంపెనీలపై

# సైబర్ దాడుల ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఈ వాఖ్యలు చేశారు. అమెరికా నేతృత్వంలోని కూటమి దేశాలను బైడెన్ కీర్తించారు. నాటో, యురోపియన్ యూనియన్, ఆసియా దేశాలు అన్నీ పుతిన్‌కు వ్యతిరేకంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. కానీ ఒక్క భారత్ వైఖరి మాత్రమే మినహాయింపు గా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. క్వాడ్ గ్రూప్‌లోని ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా దేశాలు రష్యా తీరును ఖండిస్తున్నాయని, కానీ రష్యా నుంచి డిస్కౌంట్‌లో ఆయిల్ కొనేందుకు సిద్ధమైన ఇండియా విధానం భిన్నంగా ఉన్నట్లు బైడెన్ ఆరోపించారు. యూఎన్‌లోనూ రష్యాకు వ్యతిరేకంగా ఇండియా ఓటు వేయలేదు. నాటోతో పాటు పసిఫిక్ దేశాలన్నీ ఐక్యంగా ఉన్నట్లు చెప్పారు. క్వాడ్ గ్రూపులో ఇండియా ఒక్కటే మినహాయింపు అని, జపాన్ చాలా తీవ్రంగా రష్యాను వ్యతిరేకిస్తోందని, అలాగే ఆస్ట్రేలియా కూడా ఉందన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రపంచ శాంతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, జీవ, రసాయన ఆయుధాల వినియోగాన్ని పుతిన్ పరిశీలిస్తున్నట్లు ఇది స్పష్టమైన సూచన అని ఆయన అన్నారు. రష్యా తమపై ఎప్పుడైనా సైబర్ దాడులు చేయవచ్చని అమెరికా కంపెనీలను అధ్యక్షుడు జో బిడెన్ హెచ్చరించారు. సైబర్ దాడులను నివారించడానికి కంపెనీలు ఇప్పటికే తగిన చర్యలు తీసుకోనట్లయితే, మా ప్రైవేట్ రంగ భాగస్వాములు తమ సైబర్ భద్రతను తక్షణమే కఠినతరం చేయాలని కోరుతూ..ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మంగళవారంతో 27వ రోజుకు చేరింది. గత 26 రోజులుగా, ఉక్రెయిన్‌లోని అనేక ప్రధాన నగరాలపై రష్యా నిరంతరం బాంబు దాడులు, క్షిపణి దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటివరకు వేలాది మంది ఉక్రెయిన్ పౌరులు మరణించారు. ఉక్రెయిన్‌లోని చాలా నగరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రాణాలు కాపాడుకుంటూ పొరుగు దేశాలకు వలస వెళున్నారు. మరోవైపు, రష్యా దాడిపై అమెరికా చాలా దూకుడుగా వ్యవహరిస్తోంది. పదునైన ప్రకటనలు చేస్తోంది.
ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బిడెన్. వ్లాదిమిర్ పుతిన్‌ను యుద్ధ నేరస్థుడగా అభివర్ణించారు. రష్యాపై అమెరికా కూడా చాలా ఆంక్షలు విధించింది. అదే సమయంలో, ఈ మొత్తం సంక్షోభ సమయంలో భారతదేశం తటస్థంగా ఉంది. దెబ్బతిన్న ఉక్రెయిన్ దేశంలో వివాదానికి ముగింపు పలకేలా భారత ప్రధాని నరేంద్ర మోడీ తన పరిచయాలను ఉపయోగించాలని అమెరికా అధ్యక్షులు జోబైడెన్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, అమెరికా-భారతదేశం మధ్య వాణిజ్య సంబంధాలపై కూడా అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. అమెరికా ప్రధాన మిత్రదేశాలలో భారతదేశం ఒక మినహాయింపు అని బిడెన్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తటస్థంగా ఉంటూ శాంతి కోరుకోవడం ప్రశంసనీయమన్నారు. అయితే, యుద్ధం సమయంలో తటస్థంగా ఉంటూ భారతదేశం తమ పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని బైడెన్ గుర్తు చేశారు. ఉక్రెయిన్‌లోని యుద్ధ-ప్రభావిత ప్రాంతాల నుండి భారతీయుల తరలింపుపై దృష్టి సారించింది. ప్రతి వేదికపై, రష్యా-ఉక్రెయిన్ వివాదం పరిష్కరించడానికి శాంతి చర్చలు జరపాలని భారత్ పదే పదే కోరిందన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను శిక్షించే పాశ్చాత్య ఆంక్షలు కొంతవరకు ఆమోదయోగ్యం కాదు.

## రాష్ట్రానికి 10 మంది కొత్త న్యాయమూర్తులు

కేంద్ర ప్రభుత్వ సిఫారసుకు రాష్ట్రపతి ఆమోదం

రాష్ట్ర హైకోర్టులో కొత్తగా నియమితులైన 10 మంది న్యాయమూర్తులు గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు.
వీరి పేర్లను ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన సిఫారసులను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మంగళవారం ఆమోదించారు. అనంతరం కేంద్ర



న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను కూడా జారీ చేయడంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ 24న కొత్త న్యాయమూర్తులతో ప్రమాణం చేయించనున్నారు. దీంతో న్యాయవాదుల కోటా నుంచి కాసోజు సురేందర్, సూరేపల్లి నంద, ముమ్మినేని సుధీర్ కుమార్, జువ్వాడి శ్రీదేవి (కుచ్చాడి శ్రీదేవి), నచ్చరాజు శ్రావణ్ కుమార్ వెంకట్.. న్యాయాధికారుల కోటా నుంచి జీ అనుపమ చక్రవర్తి, మాటూరి గిరిజా ప్రియదర్శిని, సాంబశివరావు నాయుడు, అనుగు సంతోష్‌రెడ్డి, డాక్టర్ దేవరాజు నాగార్జున న్యాయమూర్తుల వుతారు. వీరి ప్రమాణ స్వీకారంతో హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29కి, మహిళా న్యాయమూర్తుల సంఖ్య 10కి చేరుతుంది. మరో 13 పోస్టులు ఖాళీగా ఉంటాయి.

### హైదరాబాద్‌కు

# ఫిస్కర్ ఐటీ

మొదటిపేజీ తరువాయి..

ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించామని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టంచేశారు. ఆటో మొబైల్ పరిశ్రమకు సంబంధించిన డిజైన్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు హైదరాబాద్ లో అద్భుతమైన అవకాశాలున్నాయన్న కేటీఆర్, ఇందుకోసం ప్రత్యేకంగా మొబిలిటీ క్లస్టర్ ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అందులో భాగస్వాములు ఫిష్కర్ కంపెనీ తయారు చేసిన ఓషన్ మోడల్ ఎలక్ట్రిక్ కారును మంత్రి కేటీఆర్ పరిశీలించారు. సాఫ్ట్‌వేర్, వైర్‌లెస్ టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో అంతర్జాతీయ దిగ్గజంగా పేరుపొందిన క్వాల్కమ్ సంస్థ ప్రపంచంలోనే తమ రెండో అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపింది. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ మంగళవారం శాండియాగోలోని క్వాల్కమ్ కంపెనీ ప్రధాన కార్యాలయంలో సంస్థ సీఎఫ్‌వో ఆకాష్ పాల్కివాల, ఉపాధ్యక్షుడు జేమ్స్ జిన్, లక్ష్మీ రాయపూడి, పరాగ్



కావాలని ఫిస్కర్ కంపెనీని కోరారు. మంత్రి కేటీఆర్ వివరించిన అంశాలు, ప్రాధాన్యతలపై ఫిస్కర్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేయబోయే మొబిలిటీ క్లస్టర్ లో భాగస్వాములయ్యేందుకు అంగీకరించారు. తమ ఐటీ, డిజిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి ప్రపంచంలోని అనేక దేశాలు, ఇండియాలోని ఇతర రాష్ట్రాలను కూడా పరిశీలించామని సీఈఓ హెన్రీక్ ఫిస్కర్ చెప్పారు. తెలంగాణలోని పారిశ్రామిక అనుకూలత, ప్రభుత్వ పారదర్శక విధానాలే హైదరాబాదులో సెంటర్ ఏర్పాటు చేయాలన్న తమ నిర్ణయానికి ప్రధాన కారణమని వెల్లడించారు. ఈ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుతో ఆటో మొబైల్, సాఫ్ట్‌వేర్ రంగాలకు చెందిన 300 మంది టెక్ నిపుణులకు ఉద్యోగావకాశాలు దొరుకుతాయన్నారు. కాగా, అగాసే, డైరెక్టర్ దేవ్‌సింగ్‌తో కూడిన సీనియర్ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. హైదరాబాద్ నగరంలో వివిధ దశల్లో 3904.55 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నట్లు క్వాల్కమ్ బృందం తెలిపింది. మంత్రి కేటీఆర్‌తో తమ పెట్టుబడి ప్రణాళికలను పంచుకుంది. నగరంలో అందుబాటులో ఉన్న, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రభుత్వ పాలసీలు తమ కంపెనీని నిరంతరం తెలంగాణలో విస్తరించేలా ప్రభావితం చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపింది. రాబోయే ఐదేళ్లలో హైదరాబాద్ లో భారీగా పెట్టుబడి పెడతామన్న క్వాల్కమ్ సంస్థ, తమ విస్తరణతో 8,700 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు సుమారు 15 లక్షల 72 వేల ఎస్ఎఫ్‌టీ కార్యాలయం అందుబాటులోకి వస్తుందని తెలిపింది.

### ఓటమి భయంతోనే

# కేసీఆర్ డ్రామాలు

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే పీకేని పిలిపించుకున్నారని ఆరోపించారు. దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమంటూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. రూ.20 వేల కోట్లు ఖర్చుపెడితే రాష్ట్రం ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయవచ్చని, కానీ ఈ విషయంలో కేసీఆర్ డ్రామా ఆడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు జాప్యం వల్ల ఎంతో మంది రైతులు చనిపోయారన్నారు. ఎరువులకు ధరలు పెంచి రైతులను అప్పులపాలు చేశారని, మద్ధతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా రైతు బంధు అమలు చేయాలన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని, కోల్ మైన్ టెండర్లలో అవినీతి జరుగుతోందన్నారు. ఆయన బంధువు ప్రతిమా శ్రీనివాస రావుకు నైనీ కోల్ మైన్ ను కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారన్నారు. కోల్ మైన్ టెండర్ వ్యవహారం కాళేశ్వరం, మిషన్ భగీరథ మించిన మెగా స్కాం అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి సీఎండీ శ్రీధర్ ను వెంటనే తప్పించి, పారదర్శకంగా టెండర్లు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాలని వారం కిందట పీఎం మోడీని కలిసి వివరించినట్లు వెంకట్ రెడ్డి తెలిపారు. మూసీ నది కలుషితమై ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.
నమామి గంగా పేరుతో గంగా నది ప్రక్షాళనకు కేంద్రం రూ.30 వేల కోట్లు కేటాయించిందని, మూసీ నదికి కనీసం రూ.3 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్, విజవాడ హైవేను 6లేన్లు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి లేఖ ఇచ్చినట్లు తెలిపారు. హైవే ఎ÷-టకెన్షన్ కు జీఎంఆర్ ముందుకు రాకుంటే కొత్త కంపెనీకి ఆ బాధ్యతలు అప్పచెప్పాలని మంత్రికి చెప్పానన్నారు. అలాగే తెలంగాణ చీఫ్ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రతి పార్టీలో అంతర్గత విభేదాలు ఉంటాయని, అవి త్వరలోనే సమసిపోతాయని ఎమ్మెల్యే జగ్గారెడ్డి విషయంలో స్పందించారు. చివరి రక్తపు బొట్టు వరకు కాంగ్రెస్ లోనే కొనసాగుతానన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దోపిడికి బీజేపీ సహకరిస్తోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. లక్షల కోట్లు దోచుకుంటున్న సీఎం కుటుంబాన్ని జైలుకు పంపుతామని బీజేపీ నాయకులు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అవినీతిపై విచారించే దమ్ము బిజెపికి లేదన్నారు. ఇద్దరి మధ్య లోపాయకారి ఒప్పందం ఉందన్నారు. ధాన్యం కొనుగోలు, సింగరేణి కోల్ మైన్స్ విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోం దన్న రేవంత్.. ఈ విషయాల్లో టీఆర్ఎస్, బీజేపీలు కలిసి డ్రామాలాడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇంత భారీ మొత్తంలో అవినీతి జరుగుతుంటే కేంద్రం ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరి స్తోందని.. సీఎం అవినీతిపై కేంద్రం చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. కేంద్రంపై నమ్మకం లేనందునే కోర్టు తలుపులు తట్టామని.. టీఆర్ఎస్, బీజేపీలు ప్రజలకు సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి టెండర్ల విషయంలో 50వేల కోట్లకుపైగా అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓ సంస్థకు లాభం చేకూర్చేందుకు టెండర్ నింబంధనల్లో మార్పులు చేశారని, దీనిపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో పాటు జాతీయ దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సింగరేణి సీఎండీగా కొనసాగే అర్హత శ్రీధర్‌కు లేదన్న రేవంత్.. పదవీకాలం పూర్తయిన ఐఏఎస్ ను ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. సింగరేణిలో జరుగుతున్న ఉల్లంఘనల విషయంలో ప్రధాని జోక్యం చేసుకుని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌తో ఎంక్వైరీ చేయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్కం ఠాగూర్‌ను రేవంత్ కలిశారు. మాణిక్కం ఠాగూర్‌తో తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంతో పోరాటం అని కేసిఆర్, మంత్రులతో సహా మాట్లాడుతున్నారని, కేసిఆర్ వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని, జైలుకు పోవడం ఖాయమని బీజేపి నేతలు మాట్లాడుతున్నారన్నారు. సింగరేణి బొగ్గు గనుల్లోని వేల కోట్ల రూపాయల విలువైన బొగ్గును కావాల్సిన వారికి కేసిఆర్ ప్రభుత్వం కట్టబెడుతోందని ప్రధాని మోడికే నేరుగా ఫిర్యాదు చేసినా ఏమీ జరగలేదని ఆయన విమర్శించారు. దొంగ సొమ్మును పంచుకోవడానికి ఇద్దరూ కుమ్మక్కయ్యారని, బీజేపీ, టీఆర్ఎస్ తోడుదొంగలని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ దోపిడీని బీజేపీ చూసిచూడనట్లు వ్యవహరించడంవల్ల, బీజేపీకి ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో నిధులను కేసీఆర్ సమకూర్చుతున్నారన్నారు.

## తెలంగాణ ఎంసెట్, ఈసెట్ షెడ్యూల్ విడుదల

జూలైలో ఎంసెట్ నిర్వహణకు తేదీల ప్రకటన

హైదరాబాద్,మార్చి22: తెలంగాణ ఎంసెట్, ఈసెట్ పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తాజాగా విడుదల చేశారు. తెలంగాణ ఎంసెట్, ఈసెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రకటించింది. జులై 2022లో ఎంసెట్, ఈసెట్ పరీక్ష నిర్వహించనున్నారు. జులై 14, 15, 18, 19, 20 తేదీల్లో ఎంసెట్ పరీక్ష జరగనుంది. జులై 13న ఈసెట్ పరీక్షను నిర్వహించనున్నారు. జులై 14, 15 తేదీల్లో ఎంసెట్ అగ్రికల్చర్ పరీక్ష ఉంటుంది. జులై 18, 19, 20 తేదీల్లో ఎంసెట్ ఇంజనీరింగ్‌ను నిర్వహిస్తారు. జులై 13న ఈసెట్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షలను 28 రీజనల్ సెంటర్స్ పరిధిలోని 105 పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు.





## పోచమ్మ గుడి వద్ద బోరు వేయించిన తెరాస రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి

**జనగామ మార్చి 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామములో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి వద్ద తెరాస రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి బోర్ వేయించారు. గ్రామ ప్రజలు అడగడంతో సానుకూలంగా స్పందించి మంగళవారం బోరు వేయించారు. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి, గ్రామ రైతు సమన్వయ అధ్యక్షులు జెన్నుతుల సుధీర్ రెడ్డి, బర్ల అబ్బసాయిలు, నల్ల లక్ష్మయ్య, బర్ల మైసయ్య, కుల పెద్ద మనుషులు ఎడ్ల జాను, నర్సంగ చంద్రయ్య, శాపురం మోష, తెరాస మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు నల్ల అశోక్, మండల సంయుక్త కార్యదర్శి నల్ల కుమార్, గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్, గ్రామ యూత్ అధ్యక్షులు గొంగళ్ళ రాజు, మండల సోషల్ మీడియ ఉపాధ్యక్షులు నల్ల విజయ్, నర్సింగ యాదయ్య, నర్సింగ శంకర్, గంపల ఎల్లయ్య, బోట్ల రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో విద్యార్థులకు వ్యాక్సిన్

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని ఎస్.ఎస్.ఎస్.ఎం. పాఠశాలలో మంగళవారం 12 నుండి 14 సంవత్సరాల విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు



విచ్చేసి వారి పిల్లలకు వ్యాక్సినేషన్ చేయించారు. వ్యాక్సిన్ వేసిన తర్వాత విద్యార్థులను కొంతసేపు విశ్రాంతిగా ఉంచారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగింది.

## బైర మల్లేష్ యాదవ్ మృతి

### కళాకారుల సంతాపం

వేములవాడ మార్చి 22 (ప్రజామంటలు): వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయం నందు మంగళవారం మధ్యాహ్నం 3.00 గం లకు సంతాప సమావేశం నిర్వహించడం జరిగింది. యక్షగాన కళాకారుడు బైర మల్లేష్ యాదవ్ గారికి 2 నిముషాలు మౌనం పాటించారు. వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు యెల్ల పోషెట్టి మాట్లాడుతూ కథలాపూర్ మండలం లోని చింతకుంట గ్రామానికి చెందినవారు అని



అన్నారు. యక్ష గాన నాటకమండలి కి 20 సంవత్సరాలుగా అధ్యక్షులు గా ఉన్నారు. నాటకంలో హనుమంతుని పాత్రలో గ్రామీణ ప్రజల ఆదరణ పొందినారు అని అన్నారు ఆయన మృతి కళాకారులకు తీరని లోటు అని అన్నారు ఈ సంతాప సమావేశంలో సంస్థ అధ్యక్షులు గంగా శ్రీకాంత్ సంస్థ ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, అన్నారం హరీష్, పన్నం సత్యనారాయణ, ఆమేటి చంద్రశేఖర్, మామిండ్ల సత్తయ్య, కుల రాజు, వజ్రాల మాధవ్, కొప్పుల శ్రీనివాస్, కొప్పుల మహేష్, దాసరి యాదగిరి, దూస మల్లేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**జనగామ మార్చి 22 (ప్రజామంటలు):** ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య సమావేశంలో పెండింగ్ లో ఉన్న 3300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్




విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి తోట హృతిక్ సాయి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 14 లక్షల మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్ మీద ఆధారపడి చదువుతుంటే రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని అన్నారు. రియంబర్స్మెంట్ రాని కారణంగా విద్యార్థులు కూలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సకాలంలో వచ్చిన రియంబర్స్మెంట్ స్వరాష్ట్రంలో రియంబర్స్మెంట్ ఎందుకు రావడం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం విద్యార్థులు చదువుకుంటే ఎక్కడ ప్రశ్నిస్తారోనని విద్యార్థుల చదువు ఆపేయాలనే ఉద్దేశంతో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నితిన్, వీరేందర్, కార్తీక్, అరుణ్ పాల్గొన్నారు.



ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా 24 గంటల నీటి సరఫరా పైలాన్ వద్ద ప్రతిజ్ఞ చేసిన కరీంనగర్ మున్సిపల్ అధికారులు

## టీచర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్



**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** జగిత్యాల మార్చి 2021 నుంచి ఈ కుబీర్ లో పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులన్ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలో 2021 ఆగస్టు నుంచి ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్స్ ,లోన్స్ బిల్లులు, టిఎస్జిఎల్ ఐ చెల్లింపులు, సప్లీమెంటరీ వేతన బిల్స్, రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల బెనిఫిట్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ బిల్స్, డి.ఎ. ఏరియార్స్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్స్, తదితర బిల్లులు 2021 ఆగస్టు నుంచి ఈ కుబీర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇదే అంశంపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖమంత్రిని టీపీటీఎఫ్ ప్రతినిదులు కలిసి విజ్ఞప్తి చేసినను నేటికీ బిల్స్ మంజూరు కాలేదన్నారు. ధనిక రాష్ట్ర మైన తెలంగాణాలో ఉపాధ్యాయుల రెగ్యులర్ ,వేతనాలు కూడా ప్రతి మాసం 10 వ తేదీ వరకు మాత్రమే చెల్లించి, మిగతా బిల్స్ పెండింగ్ లో పెట్టడం వలన ఉపాధ్యాయులు తమ అవసరాలకు డబ్బులు అందక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్థిక శాఖ మంత్రి చొరవ తీసుకొని ఈ ఆర్థిక సంవత్సరము (2022 మార్చి) ముగిసేలోగా పెండింగ్ బిల్స్ మంజూరు చేయకపోతే మరల కొత్తగా డి.డి.ఓ. ల ద్వారా బిల్స్ సమర్పించే పరిస్థితి నెలకొంటుందని, తక్షణమే పెండింగ్ బిల్స్ మంజూరు చేయాలని టీపీటీఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ అన్నారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం ఉన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు రక్షణ కల్పించాలి

### నిందితులను సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలి

**కరీంనగర్ మార్చి 22 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం మంకమ్మ తోట లోని బీసీ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ.... యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో జరుగుతున్న అకృత్యాలను నిలిపివేసి అందుకు పాల్పడుతున్న సెక్యూరిటీ గార్డ్ గౌస్ మరియు సాజియా లను సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని, విద్యార్థినీలకు సరైన రక్షణ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కూల్‌లోని విద్యార్థినిలకు రక్షణగా ఉండాల్సిన సెక్యూరిటీలు అసభ్యకరంగా ప్రవర్తించి విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేస్తూ చెడుమార్గంలో ప్రయాణించాలని ఒత్తిడి చేస్తూ బెదిరించడం క్షమించరానిది. విద్యార్థినీల పట్ల లైంగికంగా అసభ్యకరంగా వేధింపులకు గురి చేస్తున్న వారిపై,పాఠశాల ప్రిన్సిపాల్ పైన తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులకు రక్షణ కల్పించకుండా లైంగిక వేధింపులకు, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోలేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే పలుకార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరిస్తునామనీ పత్రిక ద్వారా తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తో పాటు బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, మెరుగు పరుశరాములు మరియు బిసి నాయకులు పాల్గొన్నారు.

## మస్జిద్ స్థలంపై బహిరంగ చర్చకు సిద్ధమా?

**కరీంనగర్ మార్చి 22 (ప్రజామంటలు):** అవినీతి, అక్రమాలు, కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ టిఆర్ఎస్ కార్పొరేటర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అని, ఇతడు ఏ



పార్టీలో ఉన్నా,ఏ పదవిలో ఉన్నా వర్గ రాజకీయాలు చేయడం, లేదంటే బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం, ప్రజల్లో సానుభూతి పొందాలని, వ్యతిరేక వర్గం పై ప్రజల్లో తప్పుడు ప్రచారం, అపోహలు సృష్టించడం రవీందర్ సింగ్ కు వెన్నతో పెట్టిన విద్య అని..ఈయన చరిత్ర నగర మేధావులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులకు పూర్తిస్థాయిలో తెలుసునని ఎంఐఎం పార్టీ నేత..మాజీ డిప్యూటీ మేయర్, అదాలత్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ సమి ఘాటైన విమర్శలు చేశారు. మంగళవారం నగరంలో ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అబ్బాస్ సమి మాట్లాడుతూ.... రవీందర్ సింగ్ తెలంగాణ స్వరాష్ట్రం లో మేయర్ అయ్యాడంటే అది ఎంఐఎం పార్టీ భిక్ష అని ఆనాడు ఎంఐఎం మద్దతు ఇవ్వకుంటే సర్దార్ మేయర్ అయ్యే వాడా గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచించు కోవాలని సూచించారు. రాజకీయాల్లో అసదుద్దీన్ ఒవైసీ స్థాయి ఏమిటో, నీ స్థాయి ఎక్కడో ఒకసారి రవీందర్ సింగ్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. ఆల్రెడీ నువ్వు టిఆర్ఎస్ లో ఫెయిల్ అయ్యావు, నీకు ఇతర పార్టీలో స్థానం లేదు. కాబట్టి సానుభూతి పొందడం కోసం తమ అధినేతఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత అసదుద్దీన్ ఒవైసీ పై, ఎంఐఎం పార్టీపై అవాకులు చెవాకులు పేల్చడం మానుకోవాలని లేని పక్షంలో నీ కబ్జాలు, అవినీతి, అక్రమాల చిట్టా విప్పుతామని నోరు జాగ్రత్త అని హెచ్చరించారు. మున్సిపల్ స్థలాన్నీ కబ్జా చేసి అందులో షట్టర్ వేస్తే మున్సిపల్ అధికారులు కూలగొట్టిన నీ చరిత్ర నగర ప్రజలు మర్చిపోలేదన్నారు. 2.23 ఎకరాల భూమి అదాలత్ మస్జిద్ కమిటీదేనన్నారు. ఈ స్థలం పై మున్సిపల్ కార్పోరేషన్ కు ఎలాంటి హక్కు లేదన్నారు. అదాలత్ మస్జిద్ కాంప్లెక్స్ 22 షట్టర్ లలో 11 మంది హిందూ సోదరులు ఉన్నారు తెలుసుకోవాలన్నారు. మస్జిద్ స్థలంపై హైకోర్టులో గెలిచామని సర్దార్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఇది ముమ్మాటికీ అబద్ధమని, దీనిపై సర్దార్ బహిరంగ చర్చకు రావాలని,తాము సిద్ధమని, తేదీ, వేదిక, సమయం ఖరారు చేయాలని సవాల్ విసిరారు. హిందూ ముస్లిం అని ప్రజల్లో రవీందర్ సింగ్ విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు గులాం అహ్మద్, కార్పొరేటర్లు బర్కత్ అలీ, శర్ఫుద్దీన్, ఆతిన, అలిబాబా, అజహర్ దబీర్, నాయకులు మొయిజుద్దీన్ ఖాద్రి, ఖమరుద్దీన్, వాజిద్ ఖాన్, అదాలత్ మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారులలో సంకల్ప బలాన్ని పెంపొందించాలి

**జనగామ మార్చి 22 (ప్రజామంటలు):** దళిత బంధు పథకం కింద మంజూరు చేయనున్న యూనిట్లను లబ్ధిదారులు చేపట్టే విధంగా మనోధైర్యం కల్పించాలని సంకల్ప బలాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య



తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో లో దళిత బంధు పథకం తో పాటు మన ఊరు మన బడి ప్రణాళిక కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... దళిత బంధు పథకం కింద లబ్ధిదారుల స్థితిగతులను అంచనా వేస్తూ వారికి పథకం పట్ల అవగాహన పరచాలని అన్నారు. దళిత బంధు పథకం కింద ప్రభుత్వం మంజూరు చేస్తున్న యూనిట్ల పై మనోధైర్యం కల్పిస్తూ దళిత బంధు పథకం ద్వారా తప్పక ఆర్థికాభివృద్ధి చెందగలను అనే సంకల్ప బలాన్ని లబ్ధిదారుని మనసులో బలంగా నాటింప జేయాలన్నారు. లబ్ధిదారులు దళిత బందు పథకంతో ఆర్థిక అభివృద్ధి చెందాలని, యూనిట్లను దృఢ సంకల్పంతో చేపట్టే విధంగా అధికారులు వెన్నంటి ప్రోత్సహించాలన్నారు. దళిత కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. మంజూరు చేసిన లబ్ధిదారులకు టాటా మ్యాజిక్, ట్రాక్టర్ , ట్రాలీ ఆటో, హార్వెస్టర్ , డోజర్స్, సిమెంట్ మిక్సర్ వంటివి నాణ్యమైన యూనిట్లను కొనుగోలు చేసేందుకు బ్రాండెడ్ కంపెనీలను సంప్రదించాలని అధికారులకు సూచించారు. టెంట్ హౌస్, కిరాణా, క్లాత్ స్టోర్స్ వంటి అవసరాల మేరకు ఏర్పాటు చేయించాలన్నారు. పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, మేకలు, గొర్రెల పెంపకం, కూరగాయల సాగు వంటివి గ్రామాలలో అలవాటుగా ఉన్న యూనిట్లని వీటివలన లాభాలతో పాటు సమాజ అవసరాలు తీరుతాయన్నారు. డైయరి ఫామ్ లను వీలైనంత ఎక్కువ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మిల్క్ కలెక్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయిస్తామన్నారు. దళిత బంధు పథకం క్రింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు యూనిట్లపై అవగాహన పరుస్తూ మంజూరు ఇవ్వాలని, మంజూరైన వాటిని చేపట్టేందుకు ముందుకు వచ్చే లబ్ధిదారులకు నెలాఖరు లోగా గ్రౌండింగ్ చేయాలన్నారు. మన ఊరు...మన బడి ప్రణాళిక కార్యక్రమం క్రింద 508 స్కూల్స్ లలో 176 స్కూల్స్ మొదటి విడతగా తీసుకోవడం జరిగినందున సంబంధిత స్కూల్స్ లలో గుర్తించిన పనులు చేపట్టేందుకు ప్రధానోపాధ్యాయులు, ఇంజనీర్లు లను సమావేశపరచాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, అబ్దుల్ హమీద్, డి.ఆర్.డి.ఏ. పీడీ రాంరెడ్డి, ఆర్డీవోలు మధు మోహన్, కృష్ణవేణి, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూం ఇళ్ళకై తప్పుడు సమాచారం

### అధికారులను మోసగించే ప్రయత్నంలో మధ్యవర్తులు

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** డబుల్ బెడ్ రూం ఇళ్ళ కోసం జరుగుతున్న సర్వేలో అప్లై చేసుకున్న కుటుంబాల పూర్వాపరాలు పూర్తిగా సర్వే నిర్వహించిన తర్వాత మాత్రమే వారికి కేటాయించాలని పలువురు కోరుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ లు ఫ్రీగా వస్తున్నాయి కదాని, కొందరు బ్రోకరులు, అర్హత లేని వారితో కూడా దరఖాస్తులు చేయించారు. కొందరు రోజుకు వెయ్యి రూపాయల నుండి 1500 ఆదాయం కలిగి ఉండి, స్థానికంగా కుటుంబ సభ్యుల పేర్ల మీద స్థలాలు కొన్నవాల్లు కూడా వీరిలో ఉన్నారు. భార్య, పిల్లల పేర్ల మీద స్థలాలు ఉన్నాయి. కొంతమంది శాశ్వతంగా, అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చేవారికి, తెలంగాణలో కాకుండా ముంబాయి, భీవండి లాంటి పట్టణాల్లో కూడా ఇండ్లు వాళ్ళ పెద్దల పేర్ల మీద ఉన్నాయి. కొంతమంది గ్రామాలలో తమకు ఇల్లు, ఆస్తిపాస్తులు ఉన్నా కానీ వాళ్ళు అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ డబుల్ బెడ్ రూం ఇండ్లకై ప్రయత్నాలు చేస్తున్నారు. స్వంత ఇళ్ల స్థలాలు కలిగి ఉన్న వాళ్ళు కూడా ప్రభుత్వ ఇళ్లకై అప్లై చేసికొని, ప్రయత్నాలు మొదలు పెట్టారు. స్వంత స్థలం ఉంటే రూ. 3 లక్షలే ఇస్తారని, ప్రభుత్వం కట్టించే ఇంటి విలువ ఎక్కువని, దానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో రాజకీయనాయకుల ప్రమేయం, ప్రలోభం కూడా ఉంది. ఇలాంటవన్నీ గమనించి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు కట్టుదిట్టమైన సమగ్ర దర్యాప్తు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయం, పైరవీకారుల దందాలు లేకుండా స్వతంత్ర సంస్థతో దరఖాస్తులను పరిశీలించాలని, నిజంగా అర్హులైన పేదలకే ఇల్లు కేటాయించాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## డబుల్ ఇళ్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 4520 నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి పూర్తయిన ఇండ్లకు వేస్తున్న రంగులను పరిశీలించి నాణ్యమైన రంగులను వేయాలని సంబంధిత



కాంట్రాక్టర్ ను ఆదేశించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఇండ్లు పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి ఆడబిడ్డల పేరుపై అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టడం తెలంగాణ రాష్ట్రం లోనే సాధ్యమని, పేదలకు త్వరలోనే సొంతింటి కల నెరవేరుతుందనీ అన్నారు. 4 వేల ఇండ్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని అన్నారు. దాదాపు 20 వేల మంది ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు.

## వీరబ్రహ్మం కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్న భోగ శ్రావణి

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జంబర్తి



రాజ్ కుమార్, కో.ఆప్షన్ వడకాపురం శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు టి.వి.సత్యం, పట్టణ అధ్యక్షుడు సంకోజి వెంకటరమణ, కోరుకంటి రాము, కట్ట పుష్ప, రాజగోపాల చారి, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మినర్సింహ స్వామిని దర్శించుకున్న కరీంనగర్ సీపీ సత్యనారాయణ

**తిమ్మాపూర్ మార్చి 22 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మినర్సింహా స్వామి జాతరకు హాజరై స్వామి వారిని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా సీపీ సత్యనారాయణ. అనంతరం ఆలయ చైర్మన్ స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు. వారితోపాటు మండల ఎస్సై ప్రమోద్ రెడ్డి, మానకొండూర్ సిఐ కృష్ణారెడ్డి, గన్నేరువరం ఎస్సై సురేందర్ చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ పాల్గొన్నారు.



# ఢిల్లీకి చేరిన తెలంగాణ కాంగ్రెస్ పంచాయితీ

**మొదటిపేజీ తరువాయి..**

మొత్తంగా కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. పిసిసి చీఫ్‌గా రేవంత్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన తర్వాత.. పార్టీలో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకున్నాయి.. ఇదే సమయంలో.. ఆయను టార్గెట్ చేసే వారి సంఖ్య కూడా పెద్దగానే ఉంది. క్రమంగా అందరితో కలిసిపోయే ప్రయత్నాలు జరుగుతున్నా.. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై అక్కసుతో ఉన్న జగ్గారెడ్డి తాడోపేడో తేల్చుకోవాలని చూస్తున్నారు. పార్టీ వ్యక్తిగత ఇమేజ్ కోసం రేవంత్ పని చేస్తున్నారంటూ విమర్శలు చేస్తూనే ఉన్నారు. సీనియర్స్ సమావేశం తర్వాత ఏకంగా రేవంత్‌కే సవాల్ విసిరారు. సంగారెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. దమ్ముంటే పోటీకి అభ్యర్థిని నిలబెట్టి.. గెలవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

జగ్గారెడ్డి వ్యాఖ్యలపై రేవంత్ సీరియస్ అయ్యారు. అధిష్టానం దృష్టికి సీనియర్స్ సమావేశాన్ని తీసుకెళ్లారు. అటు వీహెచ్, జగ్గారెడ్డి ఎపిసోడ్ పై నివేదించారు. క్రమశిక్షణ రాహిత్యంపై సహించేది లేదనే సంకేతం పంపాలని నిర్ణయించారు. సైలెంట్‌గా ఉంటే.. ఇదే కొనసాగుతుందనే ఆలోచనకు వచ్చారు. జగ్గారెడ్డికి ఉన్న బాధ్యతల్లో కోత పెట్టారు. ఆయనకు అప్పగించిన పార్లమెంట్ నియోజక వర్గాల బాధ్యతలు, అనుబంధ సంఘాల బాధ్యతలను అంజన్, అజారుద్దీన్, మహేష్ గౌడ్‌కు అప్పగించారు. ఇక, జగ్గారెడ్డి బాధ్యతలకు కోత పెట్టిన రేవంత్ ఢిల్లీకి వెళ్లారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో ఢిల్లీకి వెళ్లినట్లు ప్రచారం నడస్తోంది. అయితే, పార్టీలో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలపై రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి టాగూర్‌తో భేటీ కానున్నారు. మొత్తంగా.. సమిసి పోయిందనుకున్న జగ్గారెడ్డి ఇష్యూ.. మరోసారి పార్టీలో కాకరేపుతోంది. దీంతో కాంగ్రెస్ అధిష్టానం ఏం ఆలోచిస్తుందన్నది చూడాలి. అలాగే రేంవత్ రెడ్డికి ఏ మేరకు అభయం దక్కుతుందో చూడాలి.

**నా పంచాయితీ అంతా రేవంత్ రెడ్డితోనే**

**మొదటిపేజీ తరువాయి..**

స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నాకు ఝలక్ ఇచ్చుడు కాదు.. నేనే ఝలక్ ఇస్తానని వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. పంచాయితీ అంతా నా మధ్య, రేవంత్ రెడ్డి మధ్యనే. పార్టీలో కాదు అని జగ్గారెడ్డి తేల్చిచెప్పారు. మా ఇద్దరి గుణగణాలకు సంబంధించిన పంచాయితీ ఇది అని తెలిపారు. మున్ముందు రేవంత్ అసలు స్వరూపం బయట పెడుతానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. టి.పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న నాకు ఝలక్ ఇచ్చానని రేవంత్‌రెడ్డి చెప్పుకుంటున్నాడు.. ఈ పరిణామంతో నన్ను మరింత హట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. నాకు రాజకీయ ఝలక్ రేవంత్ ఇచ్చుడు కాదు.. నేను ఇస్తానని ప్రకటించారు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మజా ఇంకో పార్టీలో ఉండదన్న ఆయన.. రేవంత్ పై బురద జల్లే అవసరం తనకు లేదన్నారు. ఇలాంటి అవకాశం కల్పించింది కూడా రేవంతే అన్నారు. సోనియా, రాహుల్ నాయకత్వాన్ని సమర్థిస్తున్నానన్నారు. కాంగ్రెస్‌లోనే తప్పొప్పులు మాట్లాడేకునే వీలుంటుందని, పదవులు కోత అనేది స్పోర్టివ్‌గా తీసుకుంటానన్నారు. రాజకీయంగా సీఎం కేసీఆర్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. దేశానికి కాంగ్రెస్‌తోనే మేలు జరుగుతుందన్నారు. అయితే తన పంచాయితీ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితోనే అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని, మెదక్ పర్యటనకు రేవంత్ తనను పిలవలేదని చెప్పారు. రేవంత్‌రెడ్డికి జగ్గారెడ్డి అంటే ఏంటో తెలియాలన్నారు. కొందరి నేతల గుణగణాలపై మాట్లాడతానన్నారు. తనతో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎవరూ మాట్లాడట్లేదన్నారు. తనతో మాట్లాడేందుకు నేతలు భయపడుతున్నారని అన్నారు. తనకు ఢిల్లీ నుంచి పిలుపు రాలేదని చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతంగా అన్నందుకు నొచ్చుకుని ఉంటారని.. ఆ మాటలు వెనక్కి తీసుకుంటున్నానని జగ్గారెడ్డి అన్నారు. ఇకపోతే నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉండాలని కోరుకుంటున్న.. జీవితాంతం ఉండాలని ఉంది.. నేను ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.. పార్టీలో ఉంటున్నాను అన్నారు.. అయితే, ముత్యాల ముగ్గు సినిమాలో హీరోయిన్ టైపు అయ్యింది నా పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు.. నేను హీరోయిన్.. హీరో కాంగ్రెస్ పార్టీ .. విలన్ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించిన ఆయన.. చంద్రబాబు.. రేవంత్‌రెడ్డికి కరెక్ట్ ట్రైనింగ్ ఇవ్వలేదు అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీతో కానీ.. సోనియా, రాహుల్ గాంధీతో గానీ ఎలాంటి ఇబ్బంది లేదన్నారు జగ్గారెడ్డి.. కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాత రాజకీయంగా ఎదిగాను.. విజయవంతంగా నడిపించుకున్నాను.. ఉన్నది ఉన్నట్టు చెప్పడం నాకున్న అలవాటు అన్నారు.. రాష్ట్ర విభజన సమయంలో కూడా అలాగే చెప్పినా.. విడిపోతే నష్టం అని చెప్పినా.. ఆ రోజు తెలంగాణ ద్రోహిగా ముద్ర వేశారని గుర్తుచేసుకున్నారు. పీసీసీ కావాలని నేను కూడా అడిగా? రేవంత్ అయ్యారు.. మేడం నిర్ణయం అని వదిలేశా అన్నారు.. తెలంగాణ వ్యతిరేకించిన సమయంలో కూడా నాతో కాంగ్రెస్ నాయకులు ఎవరు రాలేదన్నారు జగ్గారెడ్డి.. ఇక, సోనియా, రాహుల్‌ది గొప్ప ఫ్యామిలీ. రాజీవ్ గాంధీని చంపిన వ్యక్తికి కూడా క్షమాభిక్ష పెట్టండి అని చెప్పారు.. అది వాళ్ల గొప్పతనం అన్నారు జగ్గారెడ్డి. మరోవైపు, పంచాయితీ అంతా రేవంత్? నాకేనన్న ఆయన.. నేను కాంగ్రెస్ పార్టీని నష్ట పరుస్తునా అని అనుకుంటున్నారు.. కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్.. జగ్గారెడ్డిల గుణం ఏంటని చెప్పా అన్నారు.. రేవంత్ తో కలిసి పని చేయడానికి ఇబ్బంది లేదని ఎన్నో సార్లు చెప్పినా.. అయినా సోషల్ మీడియాలో టీఆర్ఎస్ ముద్ర వేస్తున్నారని మండిపడ్డారు.. నేను బీజేపీ నుంచి టీఆర్ఎస్‌కి వెళ్లినా.. టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కి వచ్చా.. రెండు మూడు పార్టీలు నేను కూడా తిరిగినా.. కానీ, శ్రీధర్ బాబు, జీవన్ రెడ్డి, ఉత్తమ్‌లపై కూడా సోషల్ మీడియాలో టీఆర్ఎస్ కండువాలు కప్పు తున్నారని జగ్గారెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డితో కలిసి పని చేసేందుకు తనకు అభ్యంతరం లేదని చాలా సార్లు చెప్పాను. ఆ కుర్చీ మీద చూసేది రేవంత్ ను కాదు.. రాహుల్ ని, సోనియాను అని అనేక సార్లు చెప్పాను. కానీ నా మీద సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారు. నేను రెండు, మూడు సార్లు కండువా మార్చుకున్నాను. కానీ శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క, వీహెచ్ మీద టీఆర్ఎస్ కండువాలు కప్పి ప్రచారం చేయడం సరికాదు. నా వ్యక్తిగత ఇమేజిని డ్యామేజ్ చేస్తారు. కాంగ్రెస్ పార్టీలో చాలా తక్కువ సమయంలోనే ఎదిగాను. నా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీతోనే సక్సెస్ అయ్యాను. ఉన్నది ఉన్నట్టుగానే చెప్తాను. రాష్ట్ర విభజన కారణంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని చెప్పాను. అనేక సందర్భాల్లో కూడా ఈ విషయాన్ని చెప్తే.. నన్ను ద్రోహిగా పిలిచారు. పీసీసీ కావాలని తనతో పాటు చాలా మంది ప్రయత్నించారు. కానీ రేవంత్ రెడ్డికి ఆ అవకాశం వచ్చింది. జగ్గారెడ్డి ధైర్యాన్ని ప్రశ్నించే నాయకులు కాంగ్రెస్‌లో ఉన్నారా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

## బియ్యాం బండారం బయట పడకుండా కేసీఆర్ తంటాలు

వడ్ల కొనుగోళ్లపై కావాలనే యాగీ చేస్తున్నారు

అన్ని రాష్ట్రాల మాదిరే తెలంగాణలోనూ కొనుగోళ్లు

కాశ్మీర్ ఫైల్‌పై విమర్శలు అర్థరహితం


బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్

పీకే టీమ్ సలహాలతో కేసీఆర్ రాజకీయాలు

సెంటిమెంట్‌తో రైతులను మోసం చేసే పని

కేసీఆర్ తీరుపై మండిపడ్డ డీకే అరుణ

నిజాం ఫైల్స్ కూడా వస్తుందన్న లక్ష్మణ్



న్యూఢిల్లీ,మార్చి22: బియ్యం బండారం బయటకువస్తుందనే సిఎం కెసిఆర్ వడ్ల నాటకానికి తెరతీసారాని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. వడ్ల కొనుగోలుపై కేంద్రాన్ని బద్నాం చేసే కుట్ర జరుగుతోందన్నారు. వడ్లు మాత్రమే కొనాలంటూ కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. కేసీఆర్ ఎప్పుడు ఏం మాట్లాడుతారో తెల్వదన్నారు. ఫామ్ హస్ లో వరి పండించి.. రైతులను మాత్రం వరేస్తే ఉరి అంటుండన్నారు. రైతులు ఇబ్బంది పడుతుంటే చూసి కేసీఆర్ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. వడ్లు కొనేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కేసీఆర్ తీరుతో రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందన్నారు. మొన్నటి వరకు ముందస్తు ఎన్నికలంటూ ప్రచారం చేసిన కేసీఆర్ .. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో వెనకడుగు వేశారన్నారు. మళ్లీ ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తేలేదని కేసీఆర్ అంటున్నారన్నారు. అందుకే కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావడం లేదన్నారు. కేసీఆర్ సోయి లేకుండా మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తదన్నారు. తెలంగాణలో బీజేపీకి 95 నుంచి 105 సీట్లు, టీఆర్ఎస్ కు 9 లేదా 10 సీట్లు వస్తాయన్నారు.

కశ్మీర్ ఫైల్స్ వంటి సినిమాలు కేసీఆర్ కు నచ్చవన్నారు. కశ్మీర్ లో జరిగిన అరాచకాలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలను అడ్డుకునే దమ్ము కేసీఆర్‌కు లేదన్నారు. కేసులతో బీజేపీ కార్యకర్తలను అడ్డుకోలేరన్నారు. బోధన్ లో 35 మంది బీజేపీ కార్యకర్తలపై 307 కేసులు, సిరిసిల్లలో 25 మందిపై 307 కేసులు పెట్టారన్నారు. ఆపరేషన్ గంగాను కూడా కేసీఆర్ విమర్శిస్తున్నాడన్నారు. దేశంలో లేని సమస్యను తెలంగాణలో ఎందుకని ప్రశ్నించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. 'ది కాశ్మీర్ ÷ల్స్' కు వ్యతిరేకంగా మాట్లాడే ముఖ్యమంత్రికి డీఎన్‌ఏ టెస్ట్ చేయాలని వ్యాఖ్యానించారు.. పాకిస్థాన్, చైనాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారని విమర్శించిన ఆయన.. త్వరలో 'పాతబస్తీ ఫైల్స్', 'అవినీతి ఫైల్స్' బయటకు వస్తాయన్నారు.. అయినా, నీకు కాశ్మీర్ ÷ల్స్ ఎందుకు నచ్చుతాయి.. దోపిడీ దొంగలు లాంటి సినిమాలు నచ్చుతాయన్నారు. తెలంగాణలో కేసీఆర్ రజాకార్ల పాలన నడిపిస్తున్నారని ఆరోపించిన సంజయ్.. బోధన్‌లో బీజేపీ కార్యకర్తలు, హిందువులపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఎంతమంది రాజకీయ వ్యూహకర్తలు వచ్చినా బీజేపీ ఏం చేయలేరన్నారు బండి సంజయ్.. అవినీతి యూపీఏ పాలనలో కేంద్ర మంత్రిగా కేసీఆర్ భాగస్వామి అని విమర్శించిన ఆయన.. పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్.. భారత ప్రభుత్వాన్ని, విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తుంటే? కేసీఆర్ మాత్రం విమర్శలు చేస్తున్నారన్నారు.. ఇమ్రాన్ కు ఉన్న బుద్ధి, కేసీఆర్ కు లేదని ÷ర్ అయిన ఆయన.. ఉక్రెయిన్ లో చిక్కుకున్న విద్యార్థులను స్వదేశానికి రప్పించిన ఘనత కేంద్రానిది అయితే? కేసీఆర్ తన ఘనతగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఒక మోసకారి, నిత్యం రాజకీయాలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. మీడియా సమావేశంలో ధర్మపురి మాట్లాడారు. కెసిఆర్‌కు పనిలేక మాట్లాడుతున్నారని అన్నారు. పీకే టీమ్ సలహాతోనే వరి ధాన్యంపై కేసీఆర్ రాజకీయం చేస్తున్నారని బీజేపీ నాయకురాలు డీకే అరుణ అన్నారు. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కేసీఆర్‌కు నిద్రలేకుండా చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా పడకేసిందని ఆరోపించారు. సెంటిమెంట్‌తో మరోసారి రైతులను మోసగించడానికి కెసిఆర్ రెడీ అవుతున్నారన్నారు. రాష్ట్రంలో వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. నాణ్యత లేని రోడ్లు వేయడానికి సహకరిస్తున్న సర్పంచ్‌లు తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. కాశ్మీర్ ఫైల్స్ సినిమాపై కేసీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అరుణ మండిపడ్డారు. పర్యావరణాన్ని నాశనం చేసేందుకే జీవో 111 రద్దు అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో 111 రద్దు చేస్తే హైదరాబాద్ తన అస్తిత్వం కోల్పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 111 కోసం హైదరాబాద్ ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఇదిలావుంటే దేశంలో జమిలి ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నామని బీజేపీ నాయకుడు లక్ష్మణ్ అన్నారు. కేంద్రంతో పాటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. ఎస్టీ రిజర్వేషన్ల అంశం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనే ఉందన్నారు. 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు. ధాన్యం విషయంలో కేసీఆర్ రోజుకో నాటకం ఆడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం ఫైల్స్ సినిమా తీయాలని నిర్మాతలను కోరుతున్నానని ఆయన పేర్కొన్నారు.

---

ధర్మపురి నృసింహుని రథోత్సవానికి

# భారీ ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి..**

గుర్తు తెలియని వ్యక్తులెవరో దొంగ చాటున ప్రవేశించి మహాలక్ష్మి నగలన్నీ దోచుకుని వెళతారు. తెల్లవారి నిద్రలేచి జరిగిన విషయాన్ని లక్ష్మీదేవి ద్వారా గ్రహించిన నారసింహుడు, కైలాస గిరీశుడైన అభయం కరుడు శంకరుడు, కలియుగ దైవమైన వేంకటేశ్వ రుడు తోడురాగా, రథారూఢులై బయలుదేరి దొంగలను కనుగొని, వారిని బంధించి దిగ్విజయంగా తిరిగి రావడం పురి క్షేత్ర రథోత్సవ ప్రత్యేకత. అనాదిగా ఆచరిస్తున్న సంప్రదాయాచరణలో



భాగంగా దేవస్థాన ప్రాంగణాన గల, దివంగత ధర్మపురి దానకర్తలు దివంగతులైన కోరిడె సదాశివు రాంబాయమ్మ దంపతులు ప్రత్యేకించి తయారు చేయించి దేవస్థానానికి బహూకరించిన లక్ష్మీనర సింహ, శ్రీరామలింగేశ్వర, రాష్ట్ర మాజీ మంత్రి కర్నె వెంకట కేశవుల హయంలో దేవస్థానం తయారు చేయించిన వేంకటేశ్వర స్వాముల రథాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కోవిడ్ నివారణ చర్యలలో గత సంవత్సరం రథోత్సవం ఊరేగింపు రద్దు చేయబడగా, ఈ ఏడు తిరిగి నిర్వహిస్తున్న క్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, యాత్రికులు రథో త్సవంలో భాగస్వాములు కానున్నందున సౌకర్యాలు, వసతులు కల్పనపై దృష్టి పెట్టి వివిధ శాఖల పక్షాన ఏర్పా ట్లను చేశారు. జగిత్యాలతోపాటు ఆసి ఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, ఆర్మూర్, కోరుట్ల, మెట్పల్లి, కామారెడ్డి, భైంసా, వరంగల్, కరీంనగర్ డిపోల నుండి ప్రత్యేక జాతర బస్సులను నడుపుతున్నారు.

**మొక్కులు తీర్చుకున్న భక్తులు...**
**దైవ దర్శనాలకు వేచి ఉన్న భక్తజనం**

ధర్మపరి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా మంగళ వారం నిర్వహించిన శ్రీవేంకటేశ్వర ఉత్తర, దక్షిణ దిగ్యా త్రల సందర్భంగా వంశపారంపర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలు మూలలనుండేశాక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తజన దేవస్థానంలో మొక్కులు తీర్చుకున్నారు. పిల్లా పాపలతో గోదావరి నదికి మూదా ముళ్ళీ వెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను అర్పించి, దానధర్మా దులను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. ప్రధానంగా కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వర మందిరంలో చిరకాల వాంఛలు ఈడేర్చాలని ప్రార్ధిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ముడుపులు చెల్లించుకున్నారు.

**సంప్రదాయ రీతిలో వేద సదస్యం**

దేవస్థానంలోని శేషప్ప కళావేదికపై రాత్రి సాంప్రదాయ రీతిలో వేద సదస్యం నిర్వహించారు. యోగానంద, ఉగ్ర నరసింహ, వేంకటేశ్వర బ్రహ్మో త్సవాలలో భాగంగా కల్యాణం, విహారం, ఉత్తర, దక్షిణ దిగ్యాత్రం రంగ మండపంలో ఏటా వేద పండితులచే వేద సదస్సును నిర్వహించడం ఆనవాయితీ. రుక్, యజుర్, సామ, ఆధర్వణ వేదాలచే దైవారాధన చేయడానికి నిర్ణయించిన క్రమంలో క్షేత్ర వేద పండితులు, అర్చకులే కాక, లబ్ధప్రతిష్ఠులైన స్థానిక వేదవిదులు అపురూపంగా, అరుదుగా ఒకే వేదికపై ఆసన్నులై, వేద సదస్సు నిర్వహించారు. అధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.

**అలరించిన ప్రేంకుమార్ మిమిక్రీ**

ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ నరసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా దేవసా స్థానం లో ని శేషప్ప కళా వేదికపై, స్థానిక నాట్యమండల సౌజన్యంతో నిర్వహించిన రాష్ట్ర మిమిక్రీ పితామహ బిరుదాంకితులైన గుండి ప్రేం కుమార్ మిమిక్రీ కార్యక్రమం ఆబాల గోపాలాన్ని అలరించింది. ఆరు దశాబ్దాల కాలానికి పైగా రాష్ట్రంతో పాటు రా ష్టేతర ప్రాంతాల్లోనూ వేలాది ధ్వన్యను కరణ ప్రదర్శనలు ఇచ్చి, మాజీ ప్రధాని పివి నరసింహారావు, మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి లాంటి రాజకీయ నాయకులు, ఎన్టీఆర్, ఏఎన్నార్ లాంటి సినీ ప్రముఖులు, సి. నారాయణ రెడ్డి, దాశరథి రంగాచార్య లాంటి సాహితీ వేత్తలతో పాటు పలు రంగాల ప్రముఖుల ప్రశంసలు అందుకున్న, ధర్మపు రి క్షేత్రానికి చెందిన గుండి ప్రేం కుమార్ పుట్టిన గడ్డపై దైవ సన్నిధిలో గంటకు పైగా ఇచ్చిన ప్రదర్శన ఆద్యంతం భక్తుల, యాత్రికుల, కళాకారుల నిర్వాహకులను ఆకట్టుకుంది. ప్రధానంగా వివిధ పక్షుల కూతలు, జంతువుల అరుపు లు, మువ్వల సవ్వడులు, హర్షధ్వనాలు, వివిధ ప్రయాణ సాధనాల ధ్వనులు, సితార్ వాద్యను కరణలు ఆహూతుల హృదయాలలో చెరగని ముద్ర వేశాయి.





దేవస్థానం పక్షాన మిమిక్రీ చక్రవర్తి ప్రేం కుమార్ను దేవస్థానం పక్షాన ఘనంగా సత్కరించారు.

**ఆకట్టుకున్న గయోపాఖ్యానం పౌరాణిక నాటకం**

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, దేవస్థానం పక్షాన నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల సందర్భం గా దేవస్థానంలో ని శేషప్ప కళా వేదికపై, ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి నాట్య మండలి వారిచే నిర్వహించబడిన గయో పాఖ్యానం పౌరాణిక సాంప్రదాయక పద్య నాటకం ఆకట్టుకున్నది.

రొట్టె గుండయ్య దర్శకత్వంలో మునిగ్యాల కిషన్ సమర్ధవంతంగా నిర్వహించిన లబ్ధ ప్రతిష్టు లైన నటుల వైవిధ్య భరిత రాగాలతో, హావభావాలతో, సాటిరాని నటనతో ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల గావించింది. నటన సూత్రధారి శ్రీకృష్ణుడిగా డాక్టర్ సంగన భట్ల నరసయ్య, అర్జును డిగా కోరిడే నరహరి శర్మ గయుడి గా పాలేపు చంద్రమౌళి, నారదు డిగా చిన్న రామ కిష్టయ్య, ధర్మరాజుగా కాకర్ల దత్తాత్రి, అక్రూరునిగా కాసర్ల వెంకటరమణ, బలరాముడిగా జననంచి నరసయ్య, సాత్యకిగా బుగ్గారపు నరహరి, పుష్పదంతుడుగా బుగ్గారాపు కిషోర్ , కౌశికుడుగా కాకెరి అనిల్ కుమార్, శంకరుడి గా కషోజ్జల శేఖర్ రాయబారిగా, ఇందారపు రాం కిషన్ , సుభద్రగా సంగనభట్ల ప్రతిభ, సంగీతం కొంటి కర్ల రామయ్య శర్మ, దర్శకత్వం రొట్టె గుండయ్య , ఎస్ రామకృష్ణయ్య, ఎస్ కిషన్, సంతోష్ కుమార్ సహాయకులుగా ముత్యాల సురేష్, కాకెరి అమర్, పెండ్యాల మహేం దర్, వంశీకృష్ణలు సేవలందించారు.

తెలంగాణ లోనే మెట్టమెదటి నాటక సంస్థయై, పౌరాణిక నాటకాలకు పెట్టింది పేరుగా నిలిచియున్న ధర్మపురి నాట్య మండలి సాంప్రదాయక పద్య నాటకం పాతతరం నటుల ప్రదర్శనలను మరో మారు జ్ఞప్తికి తెచ్చింది. సెట్టింగులు, మేకప్ ప్రశా పాత్రమైంది. రాత్రి 10 గంటల నుండి మూడు గంటలకు పైగా సాగిన నాటకాన్ని చూసిన పాతతరం నటులు, యువ నటుల నటనలను కౌశలాన్ని వేనో పొగిడారు. తమ పేరును నిలబెడు తున్నారని శాఘించారు.

---

## వేగంగా విస్తరిస్తున్న కొత్త ఒమిక్రాన్ వేరియంట్

**అప్రమత్తంగా ఉండాలని అమెరికా హెచ్చరికలు**

న్యూయార్క్,మార్చి22: ప్రపంచవ్యాప్తంగా బి.ఎ. 2 ఒమిక్రాన్ వేరియెంట్ పంజా విసురుతోంది. ఇప్పటికే యూరప్, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ దేశాల్లో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. న్యూయార్క్ నగరంలో కేసులు పెరగడం ప్రారంభించాయి. అమెరికాలోని మొత్తం కరోనా కేసుల్లో 50 నుండి 70 శాతం బి.ఎ.2



వేరియంట్‌వేనని శాన్ డియాగోకు చెందిన జెనోమిక్స్ సంస్థ హెలిక్స్ అంచనా వేసింది. కరోనా వ్యాక్సిన్ బూస్టర్ డోస్‌ల గురించి చర్చించేందుకు స్వతంత్ర సలహాదారుల బృందం ఏప్రిల్ 6వతేదీన సమావేశమవుతుందని యుఎస్ డ్రగ్ రెగ్యులేటర్ తెలిపింది. చైనాలోనూ ఈ వైరస్ విరుచుకుపడుతోంది. షాంఘైలో వరుసగా రెండో రోజు రికార్డు స్థాయిలో కరోనా కేసులు నమోదయ్యాయని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. దీనిని అరికట్టేందుకు ఆంక్షలు విధించింది. కఠినమైన లాక్‌డౌన్‌లు, సామూహిక కరోనా పరీక్షలు చేస్తున్నట్లు తెలిపింది. గత 7 రోజుల్లో ఫ్రాన్స్‌లో 90,000 కరోనా కేసులు వెలుగుచూశాయి. కేసుల సంఖ్య 36 శాతం పెరిగింది. జర్మనీ దేశంలో కరోనా ఇన్ఫెక్షన్ల రేటు పెరుగుతోంది. ఆస్ట్రియాలో కరోనా కేసులు గరిష్టస్థాయికి చేరాయి. నెదర్లాండ్ దేశంలో కూడా కేసులు రెట్టింపు అయ్యాయని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది.

---

## నాంపల్లి కోర్టులో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యకు ఊరట

**కోడలు, పిల్లల అగ్నిప్రమాదంపై నిర్దోషిగా తీర్పు**

వరంగల్,మార్చి 22: మాజీ ఎంపీ, కాంగ్రెస్ నాయకుడు సిరిసిల్ల రాజయ్యకుభారీ ఊరట దక్కింది. గతంలోఆయన కోడలు సారిక ముగ్గరు పిల్లలతో సహ అగ్నికి ఆహుతి అయిన కేసులో మాజీ ఎంపీ రాజయ్యకు ఊరట లభించింది.. హైదరాబాద్ స్పెషల్ కోర్టులో రాజయ్యతో సహా నిందితులుగా ఉన్న ఆయన కొడుకు భార్యలను కూడా కోర్టు నిర్దోషులుగా తీర్పు ఇచ్చింది. సిరిసిల్ల రాజయ్య ఇంటిలో 2015 నవంబర్ 4 తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రాజయ్య కోడలు సారికతో పాటు ఆమె ముగ్గురు పిల్లలు అభినవ్(7), ఆయోన్(3), శ్రీయోన్(3) లు సజీవ దహనమయ్యారు. రాజయ్యతో వరంగల్ లోని ఒకే ఇంటిలో రాజయ్య తన భార్యతో సహా కొడుకు, కోడలు, ముగ్గురు మనవలతో కలిసి ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నారు.. ఈ ఇంటిలోనే అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో కోడలు సహా వారి ముగ్గురు మనవలు సజీవ దహనం అయ్యారు. అప్పుడు జరిగిన ఘటన తీరుపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. సారిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు రాజయ్య సహా ఆయన భార్యను, కొడుకును అదుపులోకి తీసుకొని 498ఎ, 306, 176 సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. సారికను, పిల్లలను అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారన్న బంధువుల ఫిర్యాదుతో పోలీసులు రాజయ్యపై అప్పుడు 302 సెక్షన్ కింద పోలీసులు కేసును నమోదు చేశారు. అప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసుగా నిలిచింది. ఈ కేసులో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యకు ఊరట లభించింది.. ఆయన పైనా నమోదైన హత్య యత్నం కేసులో నాంపల్లి కోర్టు ఈరోజు ముగ్గరిని నిర్దోషులుగా తేల్చింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా సిరిసిల్ల రాజయ్య కుమారుడు అనిల్ రెండో నిందితుడిగా మాజీ ఎంపీ రాజయ్య మూడవ నిందితురాలిగా రాజయ్య భార్య మాధవి పై కేసు నమోదైంది. ఈరోజు నాంపల్లి కోర్టు ఈ ముగ్గరిని నిర్దోషులుగా తేల్చింది.



## పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**కథలాపూర్ మార్చి 22 (ప్రజామంటలు):** మండలంలోని తకళ్ళపెల్లి, గంభీర్పూర్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పాఠశాల గదులు, మరుగుదొడ్లు మూత్రశాలల ఏర్పాటు విద్యార్థుల హాజరు శాతం తదితర అంశాలపై వివరాలు అడిగారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తనిఖీ నిర్వహించి, పారిశుధ్యం, తాగునీటి వసతులు వంటి మౌలిక వసతుల సౌకర్యాల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పంచాయతీలో రికార్డుల నిర్వాహణపై ఆరా తీశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత వెంట ఎంపీడీఓ నవీన్ కుమార్, సర్పంచ్ మొలిగే లక్ష్మి, శ్రీనివాస్, సింధూజ శేఖర్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలి

### - ఎస్.ఐ. ఉమా సాగర్

**ఇబ్రహీంపట్నం మార్చి 22 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం గోధూరు గ్రామంలో ఎస్ ఐ. ఉమాసాగర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ సందర్భంగా ఎస్.ఐ. ఉమా సాగర్ మాట్లాడుతూ.... గ్రామంలోని మెయిన్ రహదారులు చౌరస్తా, దేవాలయాలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి. దీనివల్ల నేరాలను అరికట్టవచ్చు, మరియు గ్రామాలలో యువకులు గ్రామ రక్షణ దళంగా ఏర్పడి స్వచ్ఛందంగా గ్రామానికి సేవ చేయాలని, దీనివల్ల గ్రామాలలో ఎటువంటి నేరాలు జరగవు అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు చిన్న పిల్లలకు మైనర్లకు వాహనాలను ఇచ్చి నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నవి, తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాహనాలను పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దు అన్నారు. అర్హత కలిగినటువంటి యువతీ యువకులకు పోలీస్ ఉద్యోగ నియమముకై త్వరలో రానున్న నోటిఫికేషన్ నిమిత్తం జగిత్యాల పోలీస్ అధికారులచే నిర్వహించబడే ఫ్రీ కోచింగ్ ఉపయోగించుకోవాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాగునీరు అందక ఎండిపోయిన వరి పంటలను సందర్శించిన సత్య ప్రసన్న రెడ్డి

**కరీంనగర్ రూరల్ మార్చి 22 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకట్రామ్ రెడ్డి ఎల్లంపెల్లి పైప్ లైన్ క్రింద సాగునీటి పై ఆధారపడిన గంగాధర మండలంలోని చర్లపల్లి గ్రామంలో వేసిన పంట పొలాలు నేటి వరకు సాగునీరు విడుదల చేయకపోవడంతో ఎండిపోయిన పంట



పొలాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా సత్యప్రసన్న మాట్లాడుతూ.... పైప్ లైన్ చెడిపోయినందున నీళ్లు రాక వందల ఎకరాల పేద రైతుల పంట పొలాలు ఎండిపోవడంతో నష్టపోయిన రైతులకు కనీస పెట్టుబడి కింద ఎకరానికి యాబది వేల రూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు అధికారులు నీళ్లు సా. 4:00 గంటల వరకు వస్తాయని చెప్పారు. కానీ ఇంతవరకు 5:00 గంటలు అయినా నీళ్ళు రాలేదని, దీంతో పేద రైతులు పంటలపై ఆశలు వదులుకున్నారని, ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలను సత్య ప్రసన్న రెడ్డి, కరీంనగర్ జిల్లా మహిళా కార్యదర్శి నేరెళ్ల కవిత రాజు, పంట నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28, 29 తేదీల్లో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

### మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటారని డీఈఓ కు సమ్మె నోటీస్

### సిఐటియు జిల్లా కో-కన్వీనర్ సులోచన వెల్లడి

**జగిత్యాల టౌన్ మార్చి 22 (ప్రజామంటలు):** మార్చి 28, 29 రెండు రోజులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని అందులో తెలంగాణ మధ్యాహ్నం భోజనం వండే కార్మికులు పాల్గొంటారని సిఐటియు జగిత్యాల జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచన తెలిపారు. ఈ మేరకు జగిత్యాల విద్యాశాఖాధికారికి సులోచన ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశంలోని, రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్రీయ కార్మిక, ఉద్యోగ సంఘాలు కలిసి రెండు రోజుల సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ (సిఐటియు) నిర్ణయించిందని ఆమే తెలిపారు. పారిశ్రామిక వివాదల చట్టం 1947 సెక్షన్ 22, సబ్ సెక్షన్ (1) అనుసరించి జగిత్యాల డీఈఓ కు సమ్మె నోటీస్ ఇచ్చామని సులోచన తెలిపారు. డీఈఓ కు సమ్మె నోటీస్ ఇచ్చిన వారిలో సులోచనతో పాటు గౌరవ్వ, శారద, జయశ్రీ, లక్ష్మీ, ఏ. లక్ష్మీ లు ఉన్నారు.



# 2025 నాటికి టీబీ ముక్త్ భారత్

### ప్రధాని మోడీ పిలుపు మేరకు అంతా భాగస్వామ్యం కావాలి

### ప్రైవేటు ఆసుపత్రులలోను ఉచిత పరీక్షలు, వైద్యం

**సికింద్రాబాద్ మార్చి 22 (ప్రజామంటలు):** తెలంగాణలో 2025 నాటికి పూర్తి స్థాయిలో క్షయ వ్యాధి (టిబి) నిర్మూలనే లక్ష్యంగా నిర్ధేశించుకుని టిబి పరీక్షలు, వైద్యం వేగవంతం చేస్తున్నట్లు తెలంగాణ టిబి విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎ. రాజేశం వెల్లడించారు. ప్రతి ఒక లక్ష జనాభాకు ఏడాదికి 198 టిబి కేసులు నమోదు అవుతుండగా ఈ సంఖ్యను 2025 నాటికి 43 కి తగ్గించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. టీబీ ముక్త్ భారత్ పేర ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇందులో భాగంగా టిబి పరీక్షల సంఖ్య భారీగా పెంచడంతోపాటు వైద్య సహాయం తక్షణమే అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రభుత్వంతోపాటు ప్రైవేటు, కార్పొరేటు, ఎన్ జి ఒ , మీడియాతోపాటు టిబి నుంచి కోలుకున్న టిబి ఛాంపియన్ లను భాగస్వామ్యం









మాట్లాడుతున్న టీబీ జాయింట్ డైరెక్టర్ రాజేశం, తమ అనుభవాలను పంచుకుంటున్న టీబీ ఛాంపియన్ షేక్ ఫర్హానా

చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 24న అంతర్జాతీయ టిబి దినోత్సవం పురస్కరించుకొని పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) భాగస్వామ్యంతో తెలంగాణ టిబి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'టిబి నిర్మూలన, జాగ్రత్తలు – మీడియా పాత్ర' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. పిఐబి డైరెక్టర్ శృతిపాటిల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. రాజేశం తోపాటు తెలంగాణ టిబి కేంద్రం సాంక్రమిక వ్యాధుల నిపుణులు డాక్టర్ సి.సుమలత పాల్గొన్నారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన కాట్రిడ్జ్ బేస్డ్ న్యూక్లియక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ టెస్టింగ్ (సీబీఎన్ ఏఏటీ) యంత్రాలను తెలంగాణలో నారాయణపేట జిల్లా మినహా అన్ని జిల్లా కేంద్రాలలో అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో సీబీఎన్ఏఏటీ మెషీన్లు 8 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిబి వ్యాధి గ్రస్తుల సహాయం కోసం 1800 116666 హెల్ప్ లైన్ నెంబరులో సంప్రదించవచ్చని ప్రకటించారు.

**ప్రైవేటురంగంలోనూ ఉచిత పరీక్ష, వైద్యం:**

శాశ్వతంగా టిబి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వ రంగంతోపాటు ఇకపై ప్రైవేటు రంగంలోనూ ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలతోపాటు వైద్యం కూడా అందిస్తున్నట్లు డాక్టర్ రాజేశం తెలిపారు. ఈ మేరకు అన్ని కార్పొరేటు, ప్రైవేటు ఆసుపత్రులతో కలిసి పని చేస్తున్నట్లు చెప్పారు. 2022 లో 80 వేల కేసులను గుర్తించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన తెలిపారు.

జాతీయ స్థాయిలో టిబి నిర్మూలనలో ముందున్న నిజామాబాద్ జిల్లాకు ఈ నెల 24న న్యూఢిల్లీలో జరుగనున్న ప్రపంచ టిబి దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం సిల్వర్ మెడల్ అందజేయనున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు కాంస్య పతకం దక్కనుందని వెల్లడించారు. తెలంగాణలో ప్రత్యేకంగా టిబి నుంచి కోలుకున్నవారిని టిబి ఛాంపియన్స్ గా గుర్తించి శిక్షణ ఇచ్చి, వారి ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ రాజేశం తెలిపారు. టిబి వ్యాధిబారిన పడినవారికి కేంద్ర ప్రభుత్వం "నిక్షయ్ పోషణ యోజన" కింద ప్రతి నెల రూ.500 చొప్పున వ్యాధి నుంచి బయటపడే వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు డాక్టర్ రాజేశం తెలిపారు. టిబి తీవ్రత ఎక్కువగా ఉండి మల్టి డ్రగ్ థెరపీ తీసుకునేవారికి రూ.1200 రవాణా ఛార్జీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాలతో వీటికి అదనంగా మరో రూ.750 అందిస్తున్నట్లు చెప్పారు. టిబి నిర్మూలనలో మీడియా, పత్రికలు కూడా భాగస్వామ్యం కావాలని పిఐబి డైరెక్టర్ శృతిపాటిల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. టీబీ సోకి, ట్రీట్మెంట్ తీసుకొని నయమైన ఛాంపియన్స్ ఈ సందర్భంగా షేక్ ఫర్హానా, తరణం బేగం, వినోద్ తదితరులు తమ అనుభవాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐఈసీ ఆఫీసర్ ఎస్. జితేంద్ర, పీఐబీ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వి.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో అక్రమ గంజాయి రవాణా దారుల అరెస్టు

### భారీ మొత్తంలో గుట్కా పట్టివేత, ఇద్దరి అరెస్ట్

**కోరుట్ల మార్చి 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల



సమావేశంలో అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రూపేష్ మాట్లాడుతూ.... కోరుట్ల పట్టణ శివారు పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ జి. శ్యామ్ రాజ్ వాహన తనిఖీలు నిర్వహించగా మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ కలిగిన ఒక ద్విచక్ర వాహనం పై ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని ఆపి తనిఖీలు చేయగా వారి వద్ద గల బ్యాగులో ఒక పెద్ద కవర్ దానికి పూర్తిగా ప్లాస్టిక్ చుట్టబడి ఉన్నది అనుమానం వచ్చిన పోలీసులు దానిని వాసన చూడగా గంజాయి వాసన రావడం జరిగింది. సుమారు 11 కిలోల వరకు ఉంటుందని అలాగే మరో కవర్ కూడా వార్తాపత్రిక పేపర్ చుట్టి దాని పైన కూడా ప్లాస్టిక్ చుట్టబడి ఉన్నది అది సుమారు కిలో వరకు ఉంటుంది. ఈ గంజాయి రవాణా చేస్తున్న వీరిద్దరూ మహారాష్ట్రలోని అమరావతి జిల్లా ధర్ని గ్రామానికి చెందిన పంకజ్ కిషోర్ దహికర్ 21 సంవత్సరాలు రాజ్ నంద్ కిషోర్ మదాస్కర్ 23 సంవత్సరాలు అని ఆయన తెలిపారు. వీరి గ్రామానికి చెందిన మంగేష్ బోర్ వెల్ అనునతను గత ఏడాది క్రితం నుండి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో గల సీలేరు నది అవతల గల కేందుగూడా గ్రామంలో పవిత్ర కెమిడా అనునతని వద్దనుండి భారీ మొత్తంలో గంజాయి కొనుగోలు చేసుకొని వాటిని మోటార్ సైకిల్ మీద వారి స్వగ్రామానికి తరలించి వాటిని అమరావతి జిల్లాలోని బైరాఘాడ్ కు కాల భాను మరికొంతమంది గంజాయి డీలర్లకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారని ఆయన తెలిపారు సదరు నిందితుడు పంకజ్ కిషోర్ దహికర్ గతంలో రెండు సార్లు మంగేష్ బార్ వెల్ వెంట కేందుగూడ గ్రామానికి వెళ్లి పవిత్ర కేమిడు వద్ద నుండి సుమారు 20 నుండి 30 కిలోల వరకు కిలో కు 1500 రూపాయలకు అక్కడ కొనుగోలు చేసి దానిని డీలర్ కు 5 వేల రూపాయలకు కిలో చొప్పున అమ్మి సొమ్ము చేసుకునేవాడని నిందితుడు పంకజ్ కిషోర్ రాజు నంద్ కిషోర్ గత వారం రోజుల క్రితం తమ గ్రామం నుండి మోటార్ సైకిల్ మీద యావత్ పూర్ నిర్మల్ ఖానాపూర్ కోరుట్ల జగిత్యాల కరీంనగర్ వరంగల్ భద్రాచలం మీదుగా సీలేరు నది సమీపంలోని అంబుదూర్ వద్ద వాహనం పెట్టి అక్కడి నుండి సీలేరు నది అవతల గల కేందుగూడ వెళ్లి అక్కడ కెమిడును కలిసి గంజాయి కావాలని అడుగగా నాలుగు రోజులు ఆగామని చెప్పగా మీరు నాలుగు రోజులు అక్కడే బస చేసి నాలుగు రోజుల తర్వాత కెమిడు రెండు ప్రాజెక్టులు ఇవ్వగా వీరు వాటిని బ్యాగులో పెట్టుకొని తిరుగు ప్రయాణంలో వెళ్ళే దారిలోనే చెక్పోస్టుల వద్ద ఇలాంటి సమయంలో చెక్పోస్టులు దాటుకొని కోరుట్ల చేరుకోగా కోరుట్ల లో పోలీసుల వాహన తనిఖీలో వీరు పట్టుబడ్డారు. వారిని విచారించగా సదరు కెమిడు వద్దకు గంజాయి కొనుగోలు కోసం 4, 5 రాష్ట్రాల నుండి వచ్చి గంజాయి కొనుగోలు చేసుకుని తీసుకెళ్తారని పంకజ్ కిషోర్ రాజు నంద్ లు తెలిపినట్లు పోలీసులు తెలిపారు.

తనిఖీలో నిందితులను పట్టుకోవడం వారి వద్ద నుండి సుమారు 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ తనిఖీలో సబ్ ఇన్స్పెక్టర్లు జి శ్యామ్ రాజ్ సిహెచ్ సతీష్ సిబ్బంది డి. శ్రీనివాస్, హాలిం, జి. శ్రీనివాస్ కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు లను జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రూపేష్ మెట్పల్లి డిఎస్పి రవీందర్ రెడ్డిని అభినందించారు.

## పాడి రైతుల పాలసంద్రం కరీంనగర్ డైరీ

### హుస్నాబాద్ ఏమ్ సీసీలో 76 మందికి నగదు ప్రోత్సాహకాలు

**హుస్నాబాద్ మార్చి 22 (ప్రజామంటలు):** పాల ఉత్పత్తి దారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డైరీ నిరంతరం పనిచేస్తుందని, పాడి రైతుల పాల సంద్రం కరీంనగర్ డైరీ అని ఆ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ ఏమ్ సిసి లో 76 మంది పాడి రైతులకు దాదాపు లక్షా యాభై నాలుగు వేల ఐదు వందల రూపాయల పశుగ్రాస



నగదు ప్రోత్సాహకాలను చైర్మన్ రాజేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఏమ్ సిసి పరిధిలో రోజుకు 17వేల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని చైర్మన్ కోరారు. కరీంనగర్ డైరీలో కళ్యాణమస్తు, పార్టీ రైతు భరోసా, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, పాల నిధి, పాడి రైతు సంక్షేమ నిధి, పాడి పశువులు మరణిస్తే ఆర్థిక సహాయం, విద్య ప్రోత్సాహకాలు, పాల కేంద్రాల భవన నిర్మాణం కోసం చేయూత, సరసమైన ధరలకు నాణ్యమైన ఎరువులు,పాడి రైతులు మరణిస్తే దాహన సంస్కారానికి చేయూతతోపాటూ మరిన్ని సంక్షేమ పథకాలతో కరీంనగర్ డైరీ ఆదర్శంగా నిలుస్తుందని చైర్మన్ తెలిపారు. కరీంనగర్ డైరీ పాడి రైతులకు ఆర్థిక భరోసాను, వినియోగ దారులకు ఆరోగ్య రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెయిరీ ఎండీ శంకర్ రెడ్డి, కరీంనగర్ డైరీ డైరెక్టర్లు నారాయణ రెడ్డి, ప్రభాకర్ రావు, సుధాకర్ రావు, ఏమ్ సీసీ మేనేజర్లు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతపూల నాగయ్య, అర్ ఏమ్ అర్ డి రామ్ రెడ్డి, డైరీ సూపర్వైజర్ లు వీరస్వామి, అప్పల మల్లయ్య, సీత రవి, అంజయ్య, పలు గ్రామాల అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రధాన రహదారుల ఆక్రమణ వ్యాపారాలు తొలగించండి

**జనగామ మార్చి 22 ( ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని ప్రధాన రహదారి రోడ్డు ఆక్రమణ చేసుకుని ఇరువైపుల వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటున్నవారు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని జనగామ మున్సిపల్ కమిషనర్ పేర మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణం లోని సూర్యపేట, సిద్దిపేట, హన్మకొండ, హైద్రాబాద్, నెహ్రు పార్క్, రైల్వేస్టేషన్ రోడ్డు, అంబబావి రహదారులలో అకమణ చేసి చిరు వ్యాపారులు చేస్తున్న అమ్మకాల వల్ల పాదాచారులకు తీవ్రమైన అసౌకర్యం జరుగుతుందని ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛందంగా వాటిని తొలిగించాలని లేని యేడల టౌన్ ప్లానింగ్ చట్టం ప్రకారం పురపాలక సంఘం ద్వార తొలగించి చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని ప్రకటన లో పేర్కొన్నారు.

## భూమికి బదులుగా భూమి కావాలి

తరిగొప్పుల మార్చి 22 (ప్రజామంటలు): మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం ఆర్డిఓ మధుసూదన్ సోలిపురం రైతులకు కెనాల్ పోతున్న కొంతమంది రైతులకు భూమి పోతున్న కోల్పోతుందని వారికి ప్రభుత్వం తరుపున నష్టపరిహారం ఇప్పిస్తాం అనగా సోలిపురం



గ్రామ రైతులు భూమికి బదులుగా భూమి కావాలి, మీరిచ్చే డబ్బులతో మాకు మీ నష్టపోయిన అంత భూమి కొనుక్కుంటే రాదు. కాబట్టి భూమి ఎంత కష్టం పోతున్నామో అంత బాగా ఇప్పించాలని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అరుణ, ఏఈ లక్ష్మణ్, ఈఈ మంజుల, డిఈ శ్రావణ్, భూ సేకరణ అధికారి మాలతి పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ స్థలం ఎల్.ఎం.డి.లో మెడికల్ కళాశాల నిర్మించాలి

**తిమ్మాపూర్ మార్చి 22 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన మెడికల్ కాలేజ్ ను నగర శివారులోని,సకల జనులందరికీ అనువైన, అనుకూల ప్రాంతమైన ఎల్ఎండి మహాత్మానగర్ లోని విశాలమైన ఎస్సారెస్పీ స్థలంలో నిర్మించేలా చొరవ తీసుకోవాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మీర్జా అస్మత్ అలిబేగ్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ను, ఎమ్మెల్యే రసమయిని కోరారు. అస్మత్ ఎల్ఎండి లో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కు మెడికల్ కాలేజ్ మంజూరు చేసిన సీఎం



కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎండి క్వార్టర్స్ నిరుపయోగంగా ఉన్నాయని, విశాలమైన 20 ఎకరాలకు పైగా స్థలం ఉందని, ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చే వారికి రవాణా పరంగా, నగరానికి దగ్గరగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో, హైదరాబాద్ రోడ్ లో అన్ని రకాలుగా అనుకూలంగా, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎకరాల కొద్దీ స్థలం నిరుపయోగంగా ఉందని అట్టి స్థలాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాడానికి ఆలోచన చేయాలని మంత్రి గంగులను, ఎమ్మెల్యే రసమయిని కోరారు.

## చింతకుంటలో మేస్త్రీ ఇంట్లో చోరీ

**కథలాపూర్ మార్చి 22 (ప్రజామంటలు):** మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన మేస్త్రి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి చోరికి పాల్పడినట్లు చోరిలో 3 తులాల బంగారం, 2 లక్షల నగదు అపహరణకు గురైనట్లు బాధితుడు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. చోరి జరిగిన ఇంటి సభ్యులను పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీంతో పరిశీలించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

రుద్రంగి మార్చి 22 (ప్రజామంటలు): రుద్రంగి మండలం మానాల లోని బీసీ కాలనీ తో పాటు పలు తండాలలోని పలు వీధుల్లో పట్టపగలే వీధి



దీపాలు వెలుగుతున్నాయి. ఒక వైపు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని అధికారులు చెబుతున్నప్పటికీ వారి మాటలను పెడచెవిన పెడుతున్నారడనడానికి ఇదే నిదర్శనం. వీధిదీపాలు దినంలో కూడా వెలుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రాత్రుల్లో వీధి దీపాలు వేసి తెల్లవారిన తర్వాత వాటిని ఆఫ్ చేయాలన్న కనీస ఆలోచన సంబంధిత అధికారులకు లేకుండాపోయింది.

**మరమ్మతులు చేయిస్తాం - కార్యదర్శి బాబు**

కొన్ని వాడలలో బ్రేకర్లు ఫెయిల్ అవ్వడం వల్ల వేసిన దీపాలు వేసినట్లే ఉన్నాయని గ్రామ కార్యదర్శి బాబు తెలిపారు. త్వరలోనే అధికారుల దృష్టి కి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.



## హైదరాబాద్ నుండి ఢిల్లీకి బయలుదేరిన టిఆర్ఎస్ మంత్రులు

**శంషాబాద్ మార్చి 22 (ప్రజామంటలు):** ఢిల్లీలో తాడోపేడో తేల్చుకోవడానికి తెలంగాణ మంత్రులు హైదరాబాద్ శంశ ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీకి బయలుదేరారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రులు ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్ లు మంగళవారం హైదరాబాద్ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి బండి సంజయ్ మాట్లాడటం సరికాదని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏదో ఉద్దరిస్తున్నట్లుగా బండి సంజయ్ మాట్లాడుతున్నారని, వరి ధాన్యం కొనుగోలు పట్ల బండి సంజయ్ కి సరైన అవగాహన కూడా లేదని విమర్శించారు. ఈ విషయం పైన వ్యవసాయ శాఖకు సంబంధించిన మంత్రి గాని తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి గానీ వరి కొనుగోళ్లపై మాట్లాడాలని సూచించారు.

## ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలు

**శంషాబాద్ మార్చి 22 (ప్రజామంటలు):** ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జలమండలి ఎస్ఎస్డి ఈపి, ఎన్జిఓ సొసైటీ ఫర్ సస్టైన్బుల్ డెవలప్మెంట్ అండ్ ఎలిమినేషన్ ఆఫ్ ప్రాపర్టీ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో భూగర్భజలాలను దృశ్యంగా మార్చుకోవాలన్నా అంశంపై విద్యార్థిని




విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రపంచ నీటి సంవత్సరం సందర్భంగా జలమండలి అధికారులు ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జలమండలి మేనేజర్ స్ఫూర్తి, ఎస్ ఎస్ డి ఈ పి ప్రధాన కార్యదర్శి జ్యోతిబాయ్ నీటిని కాపాడుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని నీటిని పొదుపుగా కాపాడుకోవాలని ఇంకుడు గుంత నిర్మించుకోవాలని నినాదంతో స్కూల్ నుండి కె పి ఆర్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 వ డివిజన్ మణికొండ జనరల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,డి జి ఎం మహీంద్ర నాయక్, మేనేజర్ స్ఫూర్తి, ఎస్ఎస్డిఈపి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాయ్, అధ్యక్షులు డాక్టర్ ముసలయ్య, జలమండలి సిబ్బంది, నిరంజన్, స్కూల్ హెడ్మాస్టర్ ప్రజాప్రతినిధులు అధ్యాపకులు, స్థానిక నేతలు సిద్ధప్ప, బీరప్ప, లక్ష్మీ శ్రీ, గీతాంజలి, కుమార్, శ్రీకాంత్ శ్రీరాములు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న నేషనల్ టెక్నికల్ ఫెస్ట్

**శంషాబాద్ మార్చ్ 22 (ప్రజామంటలు):** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండల పరిధిలోని సిబిఐటి కళాశాలలో 23, 24 తేదీలలో సుధీ 2022 కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్ మూర్తి, గౌరవ అతిథిగా రాంకీ ఎన్విరో



ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఓ రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ ఎం. గౌతంరెడ్డి, హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సిబిఐటి ప్రెసిడెంట్ ఎన్. సుభాష్ హాజరవుతారని ప్రొఫెసర్ డి.కృష్ణారెడ్డి చైర్మన్ సుధీ, ప్రిన్సిపాల్ పి.రవీందర్ రెడ్డి ఒక సంయుక్త ప్రతీక ప్రకటన లో తెలిపారు. మొత్తం పది సాంకేతిక విభాగాలు వివిధ సాంకేతిక ప్రదర్శనలు వర్క్షాప్లు నిర్వహిస్తున్నాయి. రోబోటిక్స్ ప్రతేక్య ప్రదర్శిన మరియు పోటీలు ఉంటాయి. అన్ని విభాగాల విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించబడింది. మరియు ప్రేక్షకుల నుండి గొప్ప చప్పట్లు పొందింది. విద్యార్థులు సరికొత్త నృత్యాలతో ఫ్లాష్మాబ్ చేశారు.

## మోడల్ స్కూల్లో వన, జల సంరక్షణ దినోత్సవం

**శంషాబాద్ మార్చి 22 (ప్రజామంటలు):** తెలంగాణ ఆదర్శ పాఠశాల పాలమాకులలో వన సంరక్షణ నీటి సంరక్షణ కార్యక్రమాలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విష్ణుప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళ వారం జరిగిన వనసంరక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాస్ట్



రేంజర్ శ్యాం కుమార్, మంగళవారం జరిగిన జల సంరక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్ ఎమ్ ఎస్ టి ఈ సూర్యనారాయణ విచ్చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వన, జల సంరక్షణ సంబంధించిన నృత్యాలు, నాటక ప్రదర్శనలు, చార్టుల ప్రదర్శనల ద్వారా తెలియజేసి అలరించారు. మానవ మనుగడకు అత్యంత ప్రాముఖ్యమైన వన, జల సంరక్షణ బాధ్యతను అందరు చేపట్టాలని, ముఖ్యంగా పాటి ఉష నుండే అలవర్చుకోవాలని తెలియజేశారు. వాటి ఉపయోగాలను విద్యార్థి సంక్షేణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేశారు. సంరక్షణ, నీటి పొదుపును ఉపయోగాలను విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని తెలిపారు. వాటి సంరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు.

# వృధాగా పోతున్న కుళాయి నీరు

**పట్టించుకోని పాలక కౌన్సిలర్**

**అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలంటున్న కాలనీ వాసులు**

**హుస్నాబాద్ మార్చి 22 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో 17 వార్డుకు సంబంధించి మంచి నీటి కుళాయిని కౌన్సిలర్ వల్లపు రాజు పటించుకోవడం లేదని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీలో 17 వ వార్డులో గత నెల రోజుల నుండి మంచి నీరు నిరూపయోగంగా పోతున్న పట్టించికోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎండాకాలం అందులో తాగటానికి నీరు లేక చాలా మంది అల్లాడుతుంటే, అనవసరంగా రోడ్డు పాలు అవుతన్న నీరును పాలకవర్గం పట్టించుకోక పోవడం చాలా దౌర్భాగ్యం అని కాలనివాసులు ముక్కుపై వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకంగా చొరవ తీయుకొని నీరు వృధా



పోకుండా మరమ్మత్తులు చేయించాలని కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

# వంట నూనె ధరలు ఇప్పట్లో తగ్గవా...?

**కిలో రూ. 200 దాటి దడ పుట్టిస్తోన్న వంట నూనె**

**సామాన్యుడు బ్రతికేదెట్లా?**

**బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి: దాసరి ప్రవీణ్ కుమార్ నేత**

**చిగురుమామిడి మార్చి 22 (ప్రజామంటలు):** వంట నూనె కాగ కుండానే ధరలు సెగలు పుట్టిస్తున్నాయి. కొనాలంటే వినియోగ దారులు బెంబేలెత్తుతున్నారు. అమాంతంగా పెరిగిన ధరలు పేద మధ్యతరగతి కుటుంబాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని ఇదే అదనుగా ఇష్టారాజ్యంగా ధరలు పెంచి వ్యాపారులు దోపిడికి పాల్పడుతున్నారని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఆరోపించారు. మంగళవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి దడ పుట్టిస్తున్నాయని ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు నియంత్రణ చేయడంలో విఫలమైందని దాసరి ప్రవీణ్ కుమార్ నేత వాపోయారు. నిన్న మొన్నటి వరకు 135 రూపాయలు ఉన్న కిలో వంట నూనె ఈరోజు 215 రూపాయలకు చేరుకుందని రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని కారణంగా చూపుతూ వ్యాపారులు అమాంతంగా ధరలు పెంచుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారని దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని మండుతున్న ధరలతో సామాన్యుడు సరుకులను కొనలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. నూనె లేనిదే ఏ వంట చేయలేమని గత్యంతరం లేక ధర పెరిగినా కొనాల్సి వస్తుందని ఆయన వాపోయారు. అసలే పనులు లేక ఆదాయం తగ్గిపోయి విలవిల్లాడుతున్న పేదవారికి గంజినీళ్ళే దిక్కని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పదిహేను రోజులుగా నిత్యావసర సరుకుల



ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణం చూపి వ్యాపారులు చేస్తున్న దోపిడికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని బిసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నామని ఆయన అన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే, ప్రభుత్వం నిర్లక్ష్యం

**మనకొండూర్ మార్చి 21 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో గోడలపై కాంగ్రెస్ పార్టీ గురించి రాసిన రాతలు చూస్తానే అంత వణుకుపుడుతుందా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రగల్భాలు పలుకుతూ ప్రజలను ఎన్నిరోజులు మోసం చేస్తావు అని స్థానిక ఎమ్మెల్యేను నిలదీసారు. రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిన మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మండి పడ్డారు. మానకొండూర్ నియోజకవర్గంలో గత ఎనిమిది సంవత్సరాలనుండి ఎమ్మెల్యేగా ఉండి ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కానీ పాలిటెక్నిక్ కళాశాల కానీ,50పడకల ఆసుపత్రి కూడా తీసుకరాని అసమర్ధత ఎమ్మెల్యేగా ఉన్నావాని అన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల భూకబ్జాలు, అక్రమ ఇసుక రవాణాలు పెరిగిపోతున్నాయని హెచ్చరించారు. మొదటిసారి ఈ నియోజకవర్గానికి వచ్చినప్పుడు గుంట భూమి లేనోడివి నియోజకవర్గంలో దాదాపు వంద ఎకరాల భూమి ఫార్మ్ హౌస్లు ఎక్కడి నుండి వచ్చాయి ప్రజలకు చెప్పాలి అన్నారు. నువ్వు ఎన్ని మాయమాటలు చెప్పిన పాటలు పాడిన నిన్ను తరిమికొట్టె రోజులు దగ్గర్లోనే ఉన్నాయ్, గుర్తు పెట్టుకో అని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీంద్ర చారీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. ఎల్ గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలుపై కేంద్రంతో తేల్చుకునేందుకు

# ఢిల్లీ వెళ్ళిన మంత్రుల బృందం

**కరీంనగర్ మార్చి 22 ( ప్రజామంటలు):** ధాన్యం సేకరణ విషయంలో కేంద్రం పేరుతో రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. యాసంగి ధాన్యం కొనుగోలుపై కేంద్రంతో తేల్చుకునేందుకు మంత్రుల బృందం సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళింది. శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ.... తెలంగాణ రైతాంగం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, రేపు కేంద్ర మంత్రి, ప్రధాన మంత్రి, సంబంధిత అధికారులను కలుస్తామన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వరి దాన్యం మొత్తం కొనుగోలు చేయాలని, ఏ రాష్ట్రంలో లేని ఇబ్బందులు మా రాష్ట్ర రైతులకు ఎందుకు పెడుతున్నారన్నారు. వన్ నేషన్ వన్ ప్రోక్యూర్ మెంట్ ఉండాలనీ, రైతులు వేసిన పంటలు అన్ని కూడా కేంద్రం కొనాలన్నారు. పంజాబ్ లో కొంటావు ఎందుకు తెలంగాణ రైతులు పండిస్తే ఎందుకు కొనరని, పంజాబ్ లో పండించిన గోధుమలు కొంటావు కానీ మేము పండించిన వరి దాన్యం ఎందుకు కొనరని ప్రశ్నించారు. బాయిల్డ్ రైస్ పరిచయం చేసింది ఈ ఎఫ్సిఐ నే కదా? అని అడిగారు. ఎందుకు మరి ఈ బాయిల్డ్ రైస్ కొనరని నిలదీశారు. గోధుమలు పండిస్తే పిండి చేసి ఇవ్వడం లేదుగా, పత్తి పండిస్తే బేల్ చేసి ఇవ్వడం లేదుగా మరి వడ్లు ఎందుకు బియ్యం చేసి ఇవ్వాలన్నారు. తెలంగాణ రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకొని వస్తాం అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి సానుకూలంగా స్పందన రాకపోతే ఏం చేయాలో తమ సీఎం కేసీఆర్ నిర్ణయించారని మంత్రి గంగుల చెప్పారు.

# విద్యార్థులకు క్షయవ్యాధిపై అవగాహన

**సికింద్రాబాద్ మార్చి 22 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ రాణిగంజ్ లోని ఆదయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం గాంధీ ఆసుపత్రి టీబీ యూనిట్ వైద్యాధికారి డా. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ కు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్స, అపోహాలు, వాస్తవాలు తదితర అంశాలపై స్టూండెంట్స్ కు వైద్యాధికారులు ఈసందర్భంగా అవగాహన




కల్పించి, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. గతంలో కన్నా ఇప్పుడు పెరిగిన టెక్నాలజీ సాయంతో టీబీ వ్యాధికి ట్రీట్మెంట్ సులభం అయిందని, టీబీ సోకిన వారు భయపడకుండా, వైద్యుల సూచనల మేరకు మందులను వాడితే త్వరగానే తగ్గిపోతుందని డా.విజయ్ కుమార్ అన్నారు. పోషకాహారం కోసం టీబీ పేషంట్లకు ప్రతినెలా రూ 500 చొప్పున వ్యాధి తగ్గేవరకు ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమచేస్తుందని పేర్కొన్నారు. టీబీ ముక్త్ ఇండియా ...అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు 2025 లోగా టీబీని ఇండియా నుంచి పూర్తిగా పారద్రోలాలని , ఇందుకు సమాజంలోని ప్రతి ఒక్కరి బాగస్వామ్యం అవసరమన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేందర్, బస్తీ వార్డు మెంబర్ లావణ్య, అంగన్ వాడీ టీచర్ సరిత, టీబీ ఛాంపియన్ సంతోష్, స్కూల్ టీచర్లు, ఎన్ టీఈపీ స్టాఫ్ ఎస్.టీ, ఎస్ఎస్. జగత్ కుమార్, ఎస్టీ ఎల్ఎస్ఎస్ కవిత, ఎంపీహెచ్ ఎస్ పి. సుబ్బారావు, టీబీహెచ్ వీ ఎండీ జలాల్, బీటీబీ స్టాఫ్ టీబీ అలర్ట్ ఇండియా కో ఆర్డినేటర్ తులసీ, తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ వాటర్ డే

### మహిళ సంఘ సభ్యులతో నీటి ప్రతిజ్ఞ

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** మున్సిపల్ కార్యాలయము యందు వరల్డ్ వాటర్ డే సందర్భముగా మహిళ సంఘ సభ్యులతో నీటి ప్రతిజ్ఞ చేయించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుండు గుంత నిర్మించుకొని భూగర్భ జలాలు పెంచుకుందమని తెలిపారు. భావితరాలకు వనరులు అందించాలని, కావున ప్రజలందరు నీటిని వృధా చేయవద్దని, ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకుందామని తెలిపారు.



జగిత్యాల పట్టణ కస్తూరి భా పాఠశాల ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనము చేసి, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని తెలిపిన మున్సిపల్ కమీషనర్ స్వరూప రాణి.

## మేకలమండి స్కూల్లో గురుకుల కోచింగ్ సెంటర్

సికింద్రాబాద్ మార్చి 22 (ప్రజామంటలు): బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల సెట్ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈమేరకు మంగళవారం ఫౌండేషన్ నిర్వాహకులు మంచుకొండ



వరణ్ కుమార్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గురుకుల సెట్ కోచింగ్ సెంటర్ ను విద్యార్థులు వినియోగించుకొని మంచి ర్యాంక్స్ సాధించి, గురుకుల పాఠశాలల్లో సీట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. కష్టపడితేనే ఫలితం దక్కుతుందని, రెండు నెలలు బాగా చదువుకోవాలని కోరారు. దాదాపు రూ 50 వేల ఖర్చుతో గురుకుల కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన మంచుకొండ ఫౌండేషన్ ఆర్గనైజర్స్ మంచుకొండ ప్రకాశం, వరుణ్ కుమార్ లకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమతికి విరుద్ధముగా నిర్మించిన నిర్మాణముల తొలగింపు

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణములో మున్సిపల్ ద్వారా అనుమతి తీసుకోకుండా నిర్మాణములు చేపట్టిన, అనుమతికి విరుద్ధముగా నిర్మించిన వాటిని డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కన్వీనర్ ఆర్.డి.ఓ. మాధురి మరియు టీం మెంబర్స్ ద్వారా తొలగించడం జరిగినది. వీరి



వెంట మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఫైర్ ఆఫీసర్లు, ఆర్అండ్ బి.డి.ఈ. మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

గొల్లపల్లి మార్చి 22 (ప్రజామంటలు): వ్యవసాయ మార్కెట్ కమిటీ, గొల్లపల్లి అధ్వర్యంలో తిర్మలపూర్ గ్రామములో ఉచిత పశువైద్య శిబిరం నిర్వించబడినది. దాదాపు 82 రైతులకు సంబంధించిన 60 గేదెలు, 22ఎద్దులు 23 ఆవులు, 06 లేగదూడలు, 80 మేకలు,180 గొర్రెలు, 15 కోళ్లు చికిత్స చేయడం అయినది. ఇట్టి కార్యక్రమం నందు వ్యవసాయ



మార్కెట్ కమిటి, గొల్లపల్లి ఛైర్మన్ ముస్కు లింగారెడ్డి, వైస్ ఛైర్మన్ బోయపోతు గంగాధర్, గ్రామ సర్పంచ్ ఎరవెని రమేష్, ఎంపీటీసీ గోవిందుల జలపతి లావణ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మస్కు కిష్టారెడ్డి, మార్కెట్ సభ్యులు బినవేని నాగరూప, రంగు మోహన్, కడమండ వెంకటి, బత్తిని సత్యనారాయణ, చాడ వెంకటరమణ, చాడ సత్తయ్య, నాయకులు క్యాతము రవీందర్ రెడ్డి, బరిగెల నరేష్ మరియు మండల పశువైద్య అధికారి మనీషా మార్కెట్ సిబ్బంది వెంకట నర్సయ్య, సురేందర్, చందు, సంజీవ్, హైమద్ పాల్గొన్నారు.



## నూతన ఎస్.ఐ.కి సన్మానం

**జనగామ మార్చి 22 ( ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలానికి నూతన ఎస్ హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన బొల్లం వినయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బీసీ సంక్షేమ యువజన సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చెవ్వ శ్రీకాంత్, వంశీ, మహేష్, రాము పాల్గొన్నారు.

## నిత్యవసరమైన వంట నునేల ధరలు తగ్గించాలి

### జగిత్యాల జిల్లా బి.సి సంక్షేమ సంఘం

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):** పేద ప్రజలకు నిత్యావసరమైన వంట నూనెల ధరలను ఆయిల్ కంపెనీలు, వ్యాపారులు అధికమొత్తంలో పెంచడంతో వాటిని కొనలేక పేదప్రజాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతున్న ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పేదప్రజాలు వంట నూనెలు



కొనడానికి ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం వంటనూనెలా ధరలు తగ్గేలా చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా బి.సి. సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షుడు గాజుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఓరగంటి భార్గవ రాం, నాగుల కిషన్,ఆకుల నాగరాజు, ధర్మపురి నియోజకవర్గ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓరగంటి పెద్దిరాజ్, బి.సి. నాయకులు గట్ల శ్రీనివాస్, బాలే వరుణ్, కాళ్ల రాజయ్య, గంగం జలజ, రాగాళ్ల శంకర్, బంగుడపు ముత్యాల స్వామి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన డాక్టర్ కవ్వంపల్లి

**కేషపట్నం మార్చి22 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం ముత్తారం, కన్నాపూర్, మెట్ పల్లి, మొలంగూరు, అంబాలపూర్,



కేశవపట్నం గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మానకొండూర్ ఇంచార్జ్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపార్ట్‌మెంట్ నుంచి పడ్డ చిన్నారి

**హైదరాబాద్,మార్చి22:** జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. సాయి చరణ్(2) అనే చిన్నారి అపార్ట్‌మెంటు సెకండ్ ఎ÷-లోర్ నుంచి ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. యూసఫ్‌గూడలోని ఓ అపార్ట్‌మెంటులో ఘటన చోటు చేసుకుంది. చిన్నారిని హుటాహుటిన ప్రైవేట్ హాస్పిటల్‌కి కుటుంబ సభ్యులు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎసిబి వలలో ట్రాన్స్‌కో డీఈ

### భారీగా ఆస్తుల గుర్తింపు

**నల్లగొండ,మార్చి22:** రెండు లక్షలు లంచం తీసుకుంటూ ఓ ట్రాన్స్‌కో డీఈ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. మిర్యాలగూడలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో డీఈ మురళీధర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయారు. ఏసీబీ అధికారుల ప్రాథమిక సమాచారం ప్రకారం .. లైన్‌మెన్‌గా పనిచేస్తున్న గుంటూరు శ్రీనివాస్ తన సెలవుల క్రమబద్ధీకరణ చేయాలని డీఈ మురళీధర్ రెడ్డిని కోరారు. అందుకు గాను డీఈ రూ.2.50 లక్షలు డిమాండ్ చేశారు. అంత డబ్బు ఇవ్వలేనని చెప్పినా డీఈ ససేమిరా అన్నారు. విసిగిపోయిన లైన్ మెన్ శ్రీనివాస్ నల్లగొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు మంగళవారం రూ.2 లక్షలు తీసుకుంటుండగా డీఈ మురళీధర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అదేవిధంగా డీఈ మురళీధర్‌కు చెందిన హైదరాబాద్‌లో ఒక ఇల్లు, నల్లగొండలో రెండు ఇండ్లపై దాడులు చేసి వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఆపరేషన్ లో 40 మంది ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

### మంత్రిని కలిసిన టీఆర్ఎస్ కార్మిక విభాగం నేత

**హైదరాబాద్,మార్చి22 :** ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ నెల 26 వ తేదీన జరగనున్న వాటర్ వర్క్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడి ఎన్నికలలో టీఆర్ఎస్ కార్మిక విభాగం తరఫున పోటీలో ఉన్న రాంబాబు యాదవ్ మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించబడుతున్నాయి. టీఆర్ఎస్ అనుబంధ సంఘం అభ్యర్థి రాంబాబు యాదవ్ నిచ్చెన గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే ఉద్యోగులకు మేలు జరుగుతుందని చెప్పారు. రాంబాబు యాదవ్ ఇంతకుముందు కూడా ఒకసారి అధ్యక్షుడిగా పని చేసినందున ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఉత్పన్నమైన తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు.

### వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతస్థాయి సమావేశం

# జయప్రదం చేయండి

**కరీంనగర్ మార్చి 22 (ప్రజామంటలు):** మార్చి 23 వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బండారి శేఖర్, వడ్లరాజు ముకుందలాల్ మిశ్రభవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో



తెలిపారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ హాజరువుతున్నట్లు తెలిపారు. మార్చి 28, 29న జరిగే గ్రామీణ బంధును జయప్రదం చేయడం కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కార్మికులకు రోజు రూ. 60/-ల నుండి రూ. 80/-లు కంటే ఎక్కువ రావడం లేదని అన్నారు. తట్టలు,పారాలు, గడ్డపరాలు (పనిముట్లు)కు ఒక్కరూపాయి కూడా ఇస్తలేరని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని ఎత్తయడం కోసం కుట్రచేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి కుట్రను సహించేది లేదని అన్నారు. ఉపాధిహామీని రక్షించుకోవడం కోసం, బడ్జెట్ లో నిధుల పెంపు కోసం, భూములు లేని పేదలకు భూములు పంచాలని పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. రేపు జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఉపాధి కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనువాస్, సహాయ కార్యదర్శి కవ్వంపల్లి అజయ్ పాల్గొన్నారు.

# ఫైబర్ గ్రిడ్‌లో అవినీతిని సహించేది లేదు

### టెరాసాఫ్ట్ కంపెనీ చంద్రబాబు సన్నిహితులదని వెల్లడి

### అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి బాలినేని సవాబు

**అమరావతి,మార్చి22:** ఫైబర్ గ్రిడ్‌కు సంబంధించి జరిగిన అవినీతిలో ఎవరినీ వదలనని మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన సమాధానం ఇచ్చారు. 'టెరాసాఫ్ట్ కంపెనీ చంద్రబాబుకి అత్యంత సన్నిహితులది. బ్లాక్ లిస్టులో ఉన్న కంపెనీకి టెండర్లు ఇచ్చారు. వాళ్లు నాసిరకంగా పనులు చేశారు. ఆ తర్వాత ఆ కంపెనీని బ్లాక్ లిస్టు నుంచి తొలగించారు. బ్లాక్ లిస్టు చేసిన అధికారి దాన్ని తొలగించాలి. కానీ ఆయన కింద స్థాయి అధికారి దాన్ని తొలగించారు. బ్లాక్ లిస్టులో ఉన్నప్పటికీ టెండర్లలో పాల్గొనే అవకాశం కల్పించారు. దీనికి అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారం ఉంది. నకిలీ సర్టిఫికెట్స్ కూడా పెట్టి అర్హత సాధించారు.

ఈ విషయంలో ప్రభుత్వం విచారణ చేస్తోంది. దీనిలో ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేది లేదు. కచ్చితంగా వీరికి శిక్ష పడుతుంది' అని మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఫైబర్ గ్రిడ్ టెండర్లలో 5 కంపెనీలు పాల్గొన్నాయని, టెండర్లు వేయడానికి ఒక రోజు ముందు టెరాసాఫ్ట్ కంపెనీని బ్లాక్‌లిస్ట్ నుంచి తొలగించారని మంత్రి బాలినేని శ్రీనివాస్ ఆరోపించారు. టెరాసాఫ్ట్ కంపెనీ అధినేత చంద్రబాబుకు సన్నిహితుడని, టెండర్లలో టెరాసాఫ్ట్ కంపెనీ తక్కువ కోడ్ చేసినప్పటికీ వారికే టెండర్ దక్కిందని చెప్పారు. పెగాసస్ స్పైవేర్ పెద్ద స్కాం అని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. 'ఇది స్పైవేర్ స్కాంలకు తల్లివేరు లాంటిది. ÷బైర్‌గ్రిడ్ పెద్ద స్కాం. ఈ టెండర్స్‌లో భారీగా అవకతవకలు జరిగాయి. టెండర్లు వేయడానికి కంపెనీ ఏర్పాటు చేసి 3 ఏళ్లయి ఉండాలి. కనీసం రూ.350 కోట్లు ఉండాలన్నది టెండర్ కండీషన్. నిబంధనలు పాటించకుండా ÷బైర్‌గ్రిడ్‌ను టెర్రాస్ కంపెనీకి అప్పగించారు. అనుభవం లేని టెర్రాస్ కంపెనీకి ఫైబర్‌గ్రిడ్ అప్పగించారని మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫైబర్ గ్రిడ్ అవినీతిపై వైఎస్సార్‌సీపీ సభ్యులు ప్రశ్నించారు. మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి సమాధానమిచ్చారు. సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బాలినేని సమాధానమిస్తుండగా టీడీపీ సభ్యులు వింతగా ప్రవర్తించారు. టీడీపీ సభ్యుడు సాంబశివరావు విజిల్ వేశారు. దీనిపై సీరియస్ అయిన స్పీకర్.. సభా మర్యాదను కాపాడాలంటూ వార్నింగ్ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ నుంచి మరోసారి టీడీపీ సభ్యులు సస్పెండ్ అయ్యారు. సభకు పదేపదే ఆటంకం కలిగించడంతో నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలను ఈ సెషన్ మొత్తం సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. బెందాళం అశోక్, రామరాజు, సత్యప్రసాద్, రామకృష్ణలపై సస్పెన్షన్ వేటు పడింది.

# ఎపి అసెంబ్లీలో తొలగని గందరగోళం

### జెబ్రాండ్,జంగారెడ్డి గూడెంలపై చర్చకు పట్టు

### టిడిపి సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం

### ఆరుగురు సభ్యులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

**అమరావతి,మార్చి22:** ఏపీ అసెంబ్లీలో మంగళవారం కూడా గందరగోళం కొనసాగింది. విపక్ష టీడీపీ సభ్యుల నినాదాలతో సభలో ఆటంకం కలిగింది. ఉభయసభల్లో మద్యంపై టిడిపి ఆందోళనకు దిగింది. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతుండగా, టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. దీంతో టీడీపీ సభ్యులపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోవాలని మందలించారు. అయినా వినకపోవడంతో, అనగాని సత్యప్రసాద్, బెందాళం అశోక్, రామరాజు, రామకృష్ణ బాబును స్పీకర్ సస్పెండ్ చేశారు. మొత్తం నలుగురు సభ్యులను ఈ సెషన్ వరకు సస్పెండ్ చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాలు ప్రారంభమైన వెంటనే జే బ్రాండ్‌లపై విచారణ, జంగారెడ్డి గూడెం సంఘటనకు సంబంధించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేశారు. పలుమార్లు పోడియం వద్దకు రావద్దని స్పీకర్ హెచ్చరించారు. అయినప్పటికీ టీడీపీ సభ్యులు నినాదాలతో సభను హోరెత్తించారు. దీంతో అసెంబ్లీ మొత్తం సమావేశాల నుంచి నలుగురు తెలుగు దేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, రామరాజు, అనగాని సత్యప్రసాద్‌లను సభ నుంచి సస్పెండ్ చేశారు. పోడియం వద్దకు వస్తే చర్యలు తీసుకుంటానని సభాపతి చెప్పారు. దీంతో టీడీపీ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నుంచి నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో స్పీకర్ మాట్లాడుతూ 'సభకు సభ్యులుగా ఉన్న మీరు ప్రశ్నోత్తరాలలో పాల్గొంటారని ఎదురు చూశాం.. మీరు సభ గౌరవాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారు' అంటూ సభాపతి నలుగురు టీడీపీ సభ్యులను ఈనెల 25 వరకూ సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పోడియం వద్దకు వస్తే చర్యలు తీసుకుంటానని సభాపతి చెప్పారు. దీంతో టిడిపి సభ్యులు తమ తమ స్థానాల వద్ద నుండి నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో స్పీకర్ తమ్మినేని సీతారాం టిడిపి సభ్యులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తీరు మార్చుకోవాలని మందలించారు సభాపతి. అయినా వినకపోవడంతో టిడిపి సభ్యులపై స్పీకర్ సస్పెండ్ వేటు వేశారు. అలాగే సభలో టిడిపి సభ్యులు బల్లలను చరుస్తూ విజిల్స్ వేశారు. టిడిపి సభ్యుల తీరుపై స్పీకర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. టిడిపి సభ్యుల అనుచిత ప్రవర్తన సరికాదని సూచించారు. ఇది మంచి సంస్కారం కాదు.. సంస్కారవంతులుగా వ్యవహరించండి..అని అన్నారు. సభలో విజిల్స్ వేసిన మరో ఇద్దరు టిడిపి సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేశారు. గద్దె రామ్మోహనరావు, ఏలూరు సాంబశివరావులను సెషన్ పూర్తయ్యేంతవరకు సస్పెండ్ చేశారు. దీంతో స్పీకర్ డౌన్.. డౌన్ అంటూ టిడిపి సభ్యులు నినాదాలు చేశారు. మొత్తం టిడిపి సభ్యులు ఆరుగురు సస్పెండ్ అయ్యారు.

శాసనమండలిలో మద్యపాన నిషేధంపై తెలుగుదేశం పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. దీనిపై మంత్రి బుగ్గన వివరణ ఇస్తుండగా సభ్యులు ఆందోళన చేశారు. దీంతో చైర్మన్ శాసనమండలిని 10 నిమిషాలపాటు వాయిదా వేశారు.

# సారా మరణాలపై టిడిపి ఆందోళన

### లోకేశ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన

**అమరావతి,మార్చి22:** కల్తీ నాటు సారాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జేబ్రాండ్ మద్యం వల్ల వందలాది మంది చనిపోతున్నారంటూ వరుసగా ఆరో రోజూ టీడీపీ నేత నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శాసనసభాపక్షం నిరసనకు దిగింది. కోడికత్తి ఫేక్, సారా మరణాలు నిజం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. బాబాయి గుండెపోటు ఫేక్, కల్తీ మద్యం నిజం అంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. కల్తీ నాటుసారాతో పాటు జె బ్రాండ్‌తో జగన్ రెడ్డి జనాల ప్రాణాలు తీస్తున్నారని ప్లకార్డులు ప్రదర్శించారు. రాష్టాన్ని జే బ్రాండ్ మద్యం, కల్తీసారా, గంజాయి, నార్కోటిక్స్ డ్రగ్స్ ముంచెత్తుతున్నాయని మండిపడ్డారు. కల్తీ సారా బాధిత కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం నుంచి అసెంబ్లీకి టీడీపీ శాసనసభాపక్షం నిరసన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ... రూ.100కి 3 ప్యాకెట్ల నాటుసారా రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముతున్నారన్నారు. విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 48 బెల్టు షాపులను పోలీసులు గుర్తించారని తెలిపారు. మద్యం మరణాలపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందన్నారు. అంశాన్ని తప్పుదోవ పట్టించేందుకే లేని పెగాసెస్‌పై రచ్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊరు, పేరు లేని నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. మృతుల తాలూకా ప్రతి వైద్య నివేదిక జై బ్రాండ్ మద్యమే కారణమని స్పష్టం చేస్తోందని అన్నారు. కల్తీసారా మరణాలపై టీడీపీ ఆధారాలు చూపిస్తుంటే.. వైసీపీ నేతలకు నోట మాటరావడం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని పేర్కొన్నారు. ఎమ్మెల్యేల సస్పెన్షన్ అనంతరం ఆదిరెడ్డి భవాని మీడియాతో మాట్లాడారు. ఏపీలో గంజాయి పంట తరహాలోనే సారా తయారీ కూడా నడుస్తోందని పేర్కొన్నారు. వైసీపీ సభ్యులు సీఎం భజన చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. ఎమ్మెల్యేల సస్పెన్షన్ అనంతరం ఏలూరి సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. కల్తీసారాపై ఆధారాలు బయటపెడుతుంటే సీఎం ముఖం చాటేశారన్నారు. మార్షల్స్ సాయంతో నడుస్తున్న సభ చూస్తే సిగ్గేస్తోందని ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.



## సొంత ఖర్చులతో గోల్లకురుమలకు బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం

### - గ్రామ సర్పంచ్ రావుల రమేష్

**తిమ్మాపూర్ మార్చి 21 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గొల్ల కురుమల కులదైవం అయినటువంటి బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం కొరకై యాదవ సోదరులు గ్రామ సర్పంచ్ రావుల రమేష్ ను అడగగా వెంటనే స్పందించి సర్పంచ్ తన సొంత ఖర్చులతో దేవాలయ నిర్మాణం చేస్తానని హామీ ఇవ్వడంతో గొల్ల కురుమలు ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా సర్పంచ్ రమేష్ బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి గోల్లకురుమ సోదరులతో కలిసి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే బిరప్పస్వామి దేవస్థానం నా సొంత డబ్బులతో నిర్మించే గొప్ప అవకాశం గోల్లకురుమలు కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, గ్రామంలో అన్ని కులాల అభివృద్ధి తో పాటు గ్రామ అభివృద్దే నా లక్ష్యం అని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు నాకు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కొండయ్య, బాలవ్వ , లావణ్య మరియు ఎంపిటిసి తిరుపతి రెడ్డి, మండల కో ఆప్షన్ తాజుద్దీన్, గ్రామ కోఆప్షన్ శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య. యాదవ మరియు కురుమ సంఘం అధ్యక్షులు నరసయ్య, ఐలయ్య ప్రధాన కార్యదర్శి మల్లేశం, డైరెక్టర్లు మరియు యాదవసంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**కథలాపూర్ మార్చి 22 (ప్రజామంటలు):** కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ కుడి ఎడమ కాలువ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లతకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... కలికోట సూరమ్మ కుడి ఎడమ



కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయడంలో టీఆరెఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. వెంటనే పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కథలాపూర్ మేడిపెల్లి మండలాల అధ్యక్షులు కాయితి నాగరాజు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, పోతారం ఎంపీటీసీ పులి శిరీష, బిసి మండల అధ్యక్షుడు అల్లకొండ లింగాగౌడ్, ఎస్సీ మండల అధ్యక్షుడు పంబాల శంకర్, ఉపాధ్యక్షుడు వెగ్యరపు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కల్లెడ గంగాధర్, జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పాేమ్ జిల్లా వాసులకు మంచినీటి కనెక్షన్లు

### - హామీ ఇచ్చిన మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్,మార్చి22:** పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలోని స్పాంజిల్లా కాలనీ వాసుల ఇళ్లకు వ్యక్తిగత మంచినీటి నల్లా కనెక్షన్లను ఇప్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీవాసులు, మేయర్ జక్కా వెంకటరెడ్డిల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ హామీ ఇచ్చారు. మంగళవారం కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని జలమండలి అధికారులకు ఆయన సూచించారు. కాలనీలో అందరూ కలసికట్టుగా ఉండి ఉల్లాసంగా, ఉత్సాహంగా అన్ని పండుగలు నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మేయర్ జక్కా వెంకటరెడ్డి మాట్లాడుతూ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ పరంగా అన్నివిధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులకు వ్యక్తిగత మంచినీటి కనెక్షన్లు ఇస్తామన్నారు. కాలనీ ప్రతినిధులు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చరణ్, భాస్కరరావు, దేవదానం తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ మహేశ్వరి మహేశ్, వాటర్ బోర్డు స్థానిక అధికారులు హాజరయ్యారు. సొసైటీ ప్రతినిధులు మంత్రి, మేయర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు.

## సభాసమయం వృధా చేస్తున్న టిడిపి

### మండిపడ్డ మంత్రి పేర్ని నాని

**అమరావతి,మార్చి22:** టీడీపీ సభ్యులపై మంత్రి పేర్నినాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ప్రారంభమైనప్పటి నుంచి టీడీపీ సభా సమయాన్ని వృధా చేస్తుందన్నారు. స్పీకర్‌పైన ఆకతాయితనంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. టీడీపీ వాళ్ళు శాసనసభ్యులా? ఇక్కడికి వచ్చి ఏమి చేద్దాం అనుకుంటున్నారని ప్రశ్నించారు. ఇంత గాలిగా వ్యవహరిస్తారా? అంటూ దుయ్యబట్టారు. గాలితనం చేయడం... మళ్ళీ బొంకడం టీడీపీ నేతలకే చెల్లుతుందని అన్నారు. కొత్తపల్లి సుబ్బారాయుడు వైసీపీని గెలిపించి తప్పు చేశామని మాట్లాడితే దానిని ఖండిస్తున్నామన్నారు. భీమవరాన్ని జిల్లా కేంద్రం చేయడం ఇష్టం లేకపోతే సీఎం జగన్‌కు తన అభిప్రాయాలు చెప్పవచ్చని అన్నారు. నర్సాపురం ఎమ్మెల్యేను రాజకీయంగా బదనామ్ చేద్దామని బురద జల్లడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుబ్బారాయుడు చెప్పుతో కొట్టుకోవాలి అంటే చాలా సార్లు కొట్టుకోవాలని మంత్రి పేర్నినాని వ్యాఖ్యలు చేశారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఐదేళ్ల చిన్నారి మృతి

**నిజామాబాద్,మార్చి22:** జిల్లాలోని సారంగపూర్ శివారులోని విజయ డైరీ సమీపంలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఐదేళ్ల చిన్నారి నన్ని కుమారి అక్కడికక్కడే మృతి చెందింది. బబ్లూ (8), జగ్గు (2) అనే చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే తల్లిదండ్రులు విజయ్ యాదవ్, ధన్వంతరి బాయి కూడా గాయపడ్డారు. క్షతగాత్రులు బీహార్‌కు చెందిన పాల వ్యాపరిగా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితులను చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

## ఎస్పీ ముందు లొంగిపోయిన మావోయిస్టులు

**ములుగు,మార్చి22:** నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు మావోయిస్టులు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన ముగ్గురు మావోయిస్టులు సోమ అలియాస్ మధు అలియాస్ సమ్మయ్య,(45), దొడి నంద (33) తోపాటు మడకం గంగ (45) పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు తెలిపారు. పై ముగ్గురు పలు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ నుంచి వేధింపులు ఎదురవుతున్న నేపథ్యంలో పార్టీని వీడాలని నిర్ణయించుకొని లొంగిపోయినట్లు ఆయన తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com